RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.


Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 115 పేజీలు: 08 గురువారం09అక్టోబర్2025

# నేడే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్లు

## జీవోపై సర్వత్రా ఉత్కంఠ

ప్రజా గొంతుక డెస్క్ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా తొలివిడత జరిగే మండల, జిల్లా ప్రజా పరిషత్ ఎన్నికలకు గురువారం నోటిఫికేషన్లు జారీ కానున్నాయి. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ ఇచ్చిన జీవో, రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ జారీపై అప్పటికప్పుడు స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించడంతో, ముందుగా నిర్ణయించిన ప్రకారం ఎన్నికల నోటిఫికేషన్లు జారీ చేసేందుకు ఆటంకం లేకుండా పోయింది. దీంతో గురువారం.. తొలిదశలో ఎన్నికలు జరిగే ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు జిల్లాల వారీగా అధికారులు ఎక్కడికక్కడ నోటిఫికేషన్లు విడుదల చేయనున్నారు.మొత్తం 31 జిల్లాల్లో (హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లాలు మినహాయించి) ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఖాళీల వివరాలతో అధికారులు ఇప్పటికే గెజిట్ విడుదల చేశారు. ఒక్కో దశకు ఆయా తేదీలకు అనుగుణంగా ఎక్కడికక్కడ అధికారులు ఆయా స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్లు విడుదల చేయనున్నారు. ఈ ఎన్నికల నోటీసులు జారీ చేసిన రోజు కలిపితే అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు మూడురోజుల పాటు అవకాశం ఉంటుంది.



# రెండు దగ్గు మందులపై నిషేధం



ప్రజా గొంతుక డెస్క్ రెండు దగ్గు మందులను నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.రీలైఫ్, రెస్పీఫ్రెష్-టీఆర్‌ను విక్రయించొద్దంటూ అందులో పేర్కొంది. ఈ రెండు మందుల్లోనూ కల్తీ జరిగినట్లు గుర్తించారు.

# గ్రూప్ నియామకాలు రద్దు చేయాలి



ప్రజా గొంతుక డెస్క్ గ్రూప్ నియామకాలు రద్దు చేసి, తిరిగి మళ్లీ పరీక్ష పెట్టాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్ పార్కు ముందు నిరుద్యోగులకు మద్దతుగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ధర్నా చేపట్టారు



# జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్

ప్రజా గొంతుక డెస్క్ జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి జరగనున్న ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున నవీన్ యాదవ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఈ మేరకు ఏఐసిసి అధికారిక ప్రకటన విడుదల చేసింది.అభ్యర్థి ఎంపికపై పార్టీలో తీవ్ర పోటీ నెలకొనడంతో, బంతిని అధిష్టానం గూటికి చేర్చారు. సుదీర్ఘ చర్చలు, సర్వేల ఆధారంగా ముగ్గురు అభ్యర్థులు - నవీన్ యాదవ్, బొంతు రాంమోహన్, సి.ఎన్. రెడ్డి పేర్లను రాష్ట్ర నాయకత్వం ఏఐసీసీకి పంపింది.చివరకు, ఏఐసీసీ కీలక నిర్ణయం తీసుకుని నవీన్ యాదవ్ పేరును అధికారికంగా ఖరారు చేసింది. గతంలో ఆయన ఎంఐఎం తరపున పోటీ చేసి ఓటమి చెందారు. ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరిన నవీన్ యాదవ్‌కు ఇప్పుడు ఉప ఎన్నికలో పోటీ చేసే అరుదైన అవకాశం దక్కింది.

# టి-ఫైబర్‌కు జాతీయ గుర్తింపు

ప్రజా గొంతుక డెస్క్ టి-ఫైబర్‌కు జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కింది. న్యూఢిల్లీలో జరుగుతున్న ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ) 2025లో టి-ఫైబర్ పైలట్ విలేజెస్ డిజిటల్ ఇన్ క్లూజన్ విజయానికి ప్రశంసలు పొందాయి.కేంద్ర సమాచార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఈ చొరవను "ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్" గా అభివర్ణించారు. గ్రామీణ బ్రాడ్ బ్యాండ్ కనెక్టివిటీకి వినూత్న విధానాన్నిఅవలంభిస్తున్నందుకుతెలంగాణ ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబును అభినందించారు.




# నామినేషన్లకు సిద్ధం కండి

## పీసీసీ చీఫ్ కాంగ్రెస్ నాయకులకు ఆదేశం

ప్రజా గొంతుక డెస్క్ షెడ్యూల్ ప్రకారం స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందనిఅన్నారు.ఆశావహులందరూ రేపటినుంచే నామినేషన్లు వేసుకోవచ్చు అని చెప్పారు. కాంగ్రెస్ జిల్లాల అధ్యక్షులంతా కాంగ్రెస్ శ్రేణుల చేత నామినేషన్లు వేయించాలని మహేశ్ కుమార్ గౌడ్ ఆదేశించారు. ఈరోజు హైకోర్టులో ప్రభుత్వం తరపున బలమైన వాదనలు వినిపించామని అన్నారు.బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ చిత్తశుద్ధిని నిరూపించుకున్నట్లు తెలిపారు. ప్రతిపక్షాల ఆరోపణలు పట్టించుకునే అవసరం, పరిస్థితి రెండూ లేవని అన్నారు. ఏం జరిగినా ముందుకు పోతామని ప్రకటించారు. వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం09అక్టోబర్2025

# అచ్చంపేట్ నియోజకవర్గంలోమార్పు

## కోసం యువత రాజకీయాల్లో కిరావాలి



ఎన్.ఎస్.యూ.ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి పెర్ముల పవన్ పిలుపు ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట్ నియోజకవర్గంలో అభివృద్ధి మార్గంలో నిజమైన మార్పు తీసుకురావాలంటే చదువుకున్న యువత రాజకీయ రంగంలోకి రావాలని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర మాజీ కార్యదర్శి పెర్ముల పవన్ పిలుపునిచ్చారు. యువత సామాజిక సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం ముందుండి కృషి చేయాలని ఆయన కోరారు.ఎన్.ఎస్.యూ.ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి పెర్ముల పవన్ మాట్లాడుతూ "ఈ రోజుల్లో గ్రామాల సమస్యలు ఎక్కువగా పరిష్కారం కావడంలో విఫలమవుతున్నాయి. విద్యా వ్యవస్థలో వెనుకబాటు, రైతుల సమస్యలు, పథకాల అమలు లోపం, స్థానిక సమస్యలు పరిష్కరించడంలో లోపాలు కనిపిస్తున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించగల శక్తి, ఉత్సాహం, దృఢ సంకల్పం ఉన్నవారు యువతరమే. అందుకే యువత స్థానిక సంస్థల్లో, ముఖ్యంగా సర్పంచ్ పదవులలో ముందుకు రావాలి" అన్నారు.గ్రామాల్లో పాఠశాలల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, రైతులకు సమయానుసారం సహాయం అందే విధంగా ప్రభుత్వ పథకాల అమలు జరగాలని పవన్ పేర్కొన్నారు. "ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు నిజంగా ప్రజలకు చేరేలా కృషి చేయాలి. ఈ విషయంలో ప్రజలకు అండగా నిలిచేది స్థానిక ప్రజాప్రతినిధులే. అందుకే చదువుకున్న యువత రాజకీయాల్లోకి రావాలి. గ్రామ అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం నిస్వార్థంగా శ్రమించాలి. సమస్యలను పరిష్కరించేందుకు ధైర్యంగా ముందుకు రావాలి" అన్నారు.ఇకపై ప్రతి గ్రామంలో చదువుకున్న యువత నాయకత్వం వహిస్తేనే గ్రామస్థాయిలో మార్పు సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. గ్రామాల్లో చిన్నచిన్న సమస్యలు పెద్ద సమస్యలుగా మారకముందే పరిష్కరించడానికి యువత కృషి చేయాలని, ప్రభుత్వం అందించే పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడాల్సిన బాధ్యత యువతపై ఉందని ఆయన స్పష్టం చేశారు.

# ప్రజలు ఆశీర్వదిస్తే.. ప్రజలకు మళ్లీ సేవ చేసుకుంటా.. లింగ్యా నాయక్



పడమటి తండా గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా.. సభావాత్ లింగ్యా నాయక్ (ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 8:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పడమటి తండా గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా.. లింగ్యా నాయక్ మాట్లాడుతూ.. ప్రజలు ఆశీర్వదించి 5 సంవత్సరాలు గ్రామ ప్రజలకి సేవ చేసుకునే అవకాశం ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ.. ఉమ్మడి గ్రామపంచాయతీ లో.. ఉన్నప్పుడు కానీ అభివృద్ధి పనులు.. గ్రామపంచాయతీ గా మారిన వెంటనే.. 25 లక్షల రూపాయల తో గ్రామపంచాయతీ బిల్డింగ్ నిర్మించడం, సిసి రోడ్డు 32 లక్షలు, సిసి రోడ్ మరియు డ్రైనేజీ లకు 72 లక్షలు, స్మశాన వాటికకు మరియు బోరు వేయించుటకు 25 లక్షల రూపాయలు, గ్రామంలో డంపింగ్ యార్డ్ కోసం ?3 లక్షలు, రేషన్ 5 సంవత్సరాలు ఉచితంగా పంపిణీ చేయడంతోపాటు.. ఎన్టీఆర్ తండా సిసి రోడ్ డ్రైనేజీ లకు 30 లక్షలు, బీటీ రోడ్డు పెద్దపులి నాగారం నుండి పడమటి తండా వరకు ఒక కోటి 12 లక్షల రూపాయల తో రోడ్డు, బోర్లు మోటార్స్ ట్రాన్స్ఫార్మర్స్ లకు 5 లక్షలు, ప్రతి సంవత్సరం బోనాలకు లైటింగ్ కోసం 3 లక్షలు, గ్రామంలో సొంత ఖర్చుతో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేయడంతో పాటు వివిధ. అభివృద్ధి కార్యక్రమాలు చేసే అవకాశం గ్రామ ప్రజలు కల్పించడం జరిగింది గ్రామ సర్పంచ్ గా మరొక్కసారి అవకాశం ఇస్తే.. చేయబోయే పథకాలు గ్రామంలో ప్రతి సంవత్సరం ఇంటి టాక్స్ ఫ్రీగా అందజేయడం, గ్రామంలో మిగిలిపోయిన డ్రైనేజ్ సమస్యలు మిగతా సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తా, గ్రామంలో విద్యుత్ సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తా, ఇంట్లో పెద్దదిక్కును కోల్పోయిన వారి కుటుంబానికి ఆర్థిక సహాయం, ప్రస్తుతం కొనసాగుతున్న వాటర్ ఫిల్టర్ నిరంతర గా నడిపే విధంగా కృషి చేస్తానని.. పడమటి తండా సర్పంచ్ అభ్యర్థి సభవ లింగ్యా నాయక్ తెలియజేశారు



# విద్యార్థి దశలో ఆటలు ఎంతో ముఖ్యం: కేఎల్ఆర్

చదువుతోపాటు క్రీడలకు సీఎం రేవంత్ ప్రాధాన్యం మానసికంగా ధృడంగా ఉండాలంటే శరీరక వ్యాయమం చేయాలి తుక్కుగూడలో స్టేట్ స్కేటింగ్ పోటీలను ప్రారంభించిన లక్ష్మారెడ్డి. (ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 8:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ మున్సిపాలిటీలో కేఎల్ఆర్ మాట్లాడుతూ పిల్లలు, పెద్దలు మానసికంగా ధృడంగా ఉండాలంటే క్రీడలు ఎంతో ముఖ్యమని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ తుక్కుగూడ కేఎల్ఆర్ కార్యాలయం దగ్గర జరుగుతున్న 12వ తెలంగాణ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ రోలర్ స్కేటింగ్ కాంపిటేషన్స్ ను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి లక్ష్మారెడ్డి ప్రారంభించారు.చిన్నారులు ఉత్సాహంగా స్కేట్స్ తో పరుగులు తీశారు. క్రీడల్లో గెలవాలన్న తపన, పట్టుదల, ఏకాగ్రత జీవితంలోనూ ముఖ్యమన్నారు.చదువుతోపాటు నేటి యువతరానికి ఆటలు ఎంతో ముఖ్యమని కిచ్చెన్న అన్నారు. ప్రతీ బడిలో ఆటస్థలం ఉండేలా చూడాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ కు అధిక ప్రాధాన్యం ఇస్తుందని గుర్తు చేశారు.ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతీ చిన్న, పెద్ద తేడా లేకుండా వ్యాయమం చేయాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, స్కేటింగ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# మండల కేంద్రమైన పాపన్నపేటలో హెచ్ఐవి అవగాహన సదస్సు

ప్రజాగొంతుగా (పాపన్నపేట అక్టోబర్ 8) మండల కేంద్రమైన పాపన్నపేటలో బుధవారం రోజు హెచ్ఐవి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రజలలో హెచ్ఐవి తో వచ్చే నష్టాలు మరియు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలనిసూచించారు. హెచ్ఐవి నాలుగు విధాలుగా మాత్రమే సోకుతుంది అసురక్షిత లైంగిక సంబంధాల ద్వారా%ఱ% కలుషితమైన సూదులు, సిరంజీల ద్వారా కలుషితమైన రక్తాన్ని మరొకరికి ఎక్కించడం ద్వారా హైచ్.ఐ.వి. సోకిన తల్లి నుండి పుట్టబోయే బిడ్డకు కొన్ని సాధారణ జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా హెచ్.ఐ.వి. ని నియంత్రించే వీలుంది. 1) వివాహానికి ముందు శృంగారం వద్దు 2) వివాహం తరువాత జీవిత భాగస్వామితో మాత్రమే శృంగారం 3) పై రెండూ సాధ్యం కానిచో నిరోద్ సరైన విధంగా, ప్రతిసారి కండోమ్ లను ఉపయోగించడం ద్వారా ప్రతిసారి డిస్పోజబుల్ సిరంజి మరియు నీడిల్ మాత్రమే ఉపయోగించడం ద్వారా ప్రభుత్వంచే గుర్తింపబడిన బ్లడ్బ్యాంక్ (రక్తనిధి) నుంచి పొందిన రక్తాన్ని మాత్రమే ఉపయోగించాలి. హెచ్ఐవి - హెచ్.ఐ.వి. లేదనే ధృవీకరణ పత్రం ప్రతి బ్లడ్ బ్యాగ్పై ఉందో లేదో సరిచూసుకోవాలిఈ కార్యక్రమంలోస్కోప్-టీఐ ఎన్జీవోఓ ఆర్ దెబ్ల్యూ యు పూష్ప లత, జి సులోచన, పంచాయతీ కార్యదర్శనయీమ్, గ్రామ ప్రజలు గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు





# మధిరలో పర్యటించిన జిల్లా కలెక్టర్

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మధిర నియోజకవర్గ కేంద్రంలో పర్యటించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిమధిర ఎర్రుపాలెం బోనకల్ మండలాలకు సంబంధించి కౌంటింగ్ కేంద్రాన్ని మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోఏర్పాటు చేసిన క్రమంలో ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల పోలింగ్ బ్యాలెట్ బాక్సుల భద్రత,ఏర్పాట్లను పర్యవేక్షించి అధికారులకు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం మధిర పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ లో జరుగుతున్న ప్రిసైడింగ్ ఆఫీసర్లు సహాయ అధికారుల తొలి విడత శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం మధిర మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న ఆయన అధికారులతో స్థానిక సంస్థల ఎన్నికలు ఏర్పాట్లు పోలింగ్ బూతుల వారీగా సమీక్షల పై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ,అదనపు పోలీస్ కమిషనర్ ప్రసాదరావు డిఆర్డిఏ పిడి సన్యాసయ్య ఆర్డీవో నరసింహారావు,మధిర తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు ఎంపీడీవో వెంకటేశ్వర్లు మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ తో పాటు పలువురు ఉన్నారు.






# బిజెపి రాష్ట్ర అధ్యక్షుని సన్మానించిన.. జడ్పిటిసి అభ్యర్థి కుండే వెంకటేష్

బిజెపి పార్టీ నుండి జడ్పిటిసి అభ్యర్థిగా కుండే వెంకటేష్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 8:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలము పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్,మాజీ ఎంపీటీసీ, కుండే వెంకటేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుని జడ్పిటిసి అభ్యర్థిగా ప్రకటించినందుకు.. ధన్యవాదాలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో.. మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాముల యాదవ్, మహేశ్వరం మండల్ అధ్యక్షులు యాదేశ్, బిజెపి పార్టీ ముఖ్య నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు జరిగింది





# మధిర వ్యవసాయమార్కెట్ యాడ్ నందు డిజిటల్ సర్వే

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర వ్యవసాయ మార్కెట్ యాడ్ అభివృద్ధిలో భాగంగా గౌరవ భట్టి విక్రమార్క మల్లు ఆదేశానుసారం మధిర మార్కెట్ యార్డ్ నందు మార్కెట్ చైర్మన్ బండారు నరసింహారావు ఆధ్వర్యంలో డిజిటల్ సర్వే (ట్రోపో గ్రఫీ) నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ దినేష్ కుమార్,ఉపాధ్యక్షుడు ఐలూరి సత్యనారాయణ రెడ్డి డైరెక్టర్లు అద్దంకి రవికుమార్ బాణావత్ వెంకటరమణ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మిర్యాల రమణ గుప్తా నాయకులు సూరంశెట్టి నాగభూషణం,వేమిరెడ్డి లక్ష్మారెడ్డి,కర్నాటి రామారావు,పాటిబండ్ల సత్యంబాబు పత్తేపురుపు సంగయ్య,ఆవల కిరణ్,షేక్ జానీ భాష నన్నపనేని రామారావు తదితరులు ఉన్నారు.

# మధిర ఆర్టిసి డిపోలో ఆర్డినరీ బస్సులు నడుపుతూ ఎక్స్ప్రెస్ చార్జీలు వసూలు చేస్తున్న వైనం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర బస్ డిపో నుండి సర్వీసులు విజయవాడ టు ఖమ్మం నడుపుతూ ప్రజలపై భారం మోపుతున్న మధిర ఆర్టీసీ అధికారులు. పేరుకి పల్లె వెలుగు బస్సులు టికెట్ మటికి ఎక్స్ప్రెస్ చార్జీలు చేస్తున్నారు. సాక్షాత్తు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సొంత నియోజకవర్గంలో తన క్యాంప్ ఆఫీస్ కు కూత వేటు దూరంలో ఉన్న ఈ డిపో నుండి ఇలా జరగటం చాలా దారుణం. సాక్షాత్తు బట్టి విక్రమార్క ఏ రూటులో ఎక్కువ ఆదాయం వస్తుందో ప్రతి పల్లెటూరు కలిసే విధంగా బస్సులు నడపమని చెప్పినా కూడా బేకాతరు చేస్తున్న మధిర ఆర్టీసీ డిపో ఆర్టీసీ సిబ్బంది.మహిళలలు అని కూడా చూడకుండా రాత్రి ఒంటిగంట అయినా డ్యూటీ ల పేరుతో ఇంటికి కూడా పంపించట్లేదు అంటున్న ఆర్టీసీ మహిళా కార్మికులు. మధిర టు వైరా కి సాయంత్రం 6:30 దాటిన తర్వాత ఆర్డినరీ బస్సులు నడపట్లేదు అంటున్న ప్రయాణికులు మధిర డిపో నందు కార్మికులకు సర్వీస్ ను పెంచి కనీసంగా గ్యాప్ కూడా ఇవ్వట్లేదు అంటున్న ఆర్టీసీ కార్మికులు లబోదిబో మంటున్న ఆర్టీసీ కార్మికులు. సాయంత్రం 7:00 దాటిన తర్వాత మధిర టు ఖమ్మం బస్సులే లేవంటున్న ప్రయాణికులు మధిర ఆర్టీసీ డిపోలో సర్వీసులకు ఒక టైం లేకుండా నడుపుతున్న వైనం ఇప్పటికైనా సంబంధిత అధికారులు కలుగజేసుకొని టైం టేబుల్ ప్రకారం నడిపి ప్రయాణికులకు ఇబ్బంది పెట్టకుండా బస్సులను నడపాలని కోరుతున్న ప్రజలు. ఎక్స్ప్రెస్ బస్సు ల పేరుతో ఆగవలసిన స్టేజీలలో కూడా బస్సులు ఆపకుండా వెళుతున్న వైనం. మధిర ఆర్టీసీ డిపోలో సగం బస్సులు ఫిట్నెస్ లేకుండానే నడుపుతున్న వైనం మధిర డిపో నుండి మధిర చుట్టుపక్కల మూడు పుణ్యక్షేత్రాలకి బస్సులు నడపమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించినా కూడా ఇంతవరకు మూడు పుణ్యక్షేత్రాలకి బస్సులు నడపటం లేదంటున్న ప్రయాణికులు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## న్యాయ నియమంపై నటనలు...

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు..



న్యాయానికి నోచుకోని నాటకీయం
పెను సవాళ్లే పరమా అంతరాలుగా
అంతంలేని పెత్తందారులకు
పరిసమాప్తం పలికే పరమార్థం లేని
పోకడలో ప్రజ్వరెళుతున్న నియమం
అనగదొక్కే అంశాలకు చేరువవుతున్న
చేతకాని నిస్సాయుల మార్గము
మిన్న కుండిన మార్గాలతో మోపులా దావరించిన
సాటి మానవుడని సంస్కారం లేని కుటిలతత్వం
గొప్పలు చెప్పుకునే గమనం గతి తప్పిన
ఘాతుకాలకు పదును పెట్టే పసితనం
ప్రసవించిన నాటునుండి నేటికీ మూస ధోరణిలో
మాయా ధోరణి మచ్చ లేనిదని మంటలు రాజేసి
రాక్షస క్రీడకు రాతియుగపు దారులకు
దేశమందిస్తున్న దహనం పంతాలేవి
వెక్కిలి నవ్వులకు చేరువవుతున్న వికృత క్రీడ
విలువల భాష్యం లేని భారతావని చాటున
బలహీనతల పోకడలు తెలియని బకాసురులు
భారతావని నడిపించే భోగం ఇదేనా
ఇసుమంత అయినా ఇనుమడింప చేసుకోలేని ఇంగీత జ్ఞానం
ఇంతవరకేనా సాక్షాత్తు సత్యానికి
పరమార్థం వివరించి న్యాయం సాక్షిగా
న్యాయమూర్తి గవాయిపై గుమ్మరించిన
గమ్మత్తుల జోస్యం చూస్తున్నా అఖండ భారతం
ఆగ్రా ఆవేశాలకు లోనయ్యే కాలం దాపురించి
కపట మనుషుల కుళ్ళును కడతేర్చి
కూకటి వేళ్లతో పెకిలించే సత్సంబంధాలు
దాపురించేలా సన్మార్గులు సంతరించాల
బెదిరింపులకు అదరని సింధూరాలు
దేశం ఆవలి దాస్టికాళ్ళకేనా
లోపల నిమగ్నమై ఉన్న మూరు?ల వింతకు
అంతం లేదా ఆలోచించవయ్యా అక్షర జ్ఞాని!!

ఇట్లు,
రేఖల ప్రభాకర్
డి ఈ ఈ

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుని సన్మానించిన.. గణపురం మహేందర్ ముదిరాజ్



పెద్దపులి నాగారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి.. గణపురం మహేందర్ ముదిరాజ్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 8:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని.. పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన గణపురం మహేందర్ ముదిరాజ్.. గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సందర్భంగా.. మండల కేంద్రంలో.. రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి ధన్యవాదాలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో నియోజకవర్గం బిజెపి పార్టీ నాయకులతోపాటు మండల నాయకులు యువకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



## గోదావరి హెూమ్స్ పార్క్‌లో వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ప్రారంభం

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 08 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని గోదావరి హెూమ్స్ జి.హెచ్.ఎం.సీ పార్క్‌లో రూ.28.2 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసిన వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కేపీ.వివేకానంద, డీసీ నర్సింలు తో కలిసి ప్రారంభించిన 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారచంద్ర రెడ్డి .ఈ కార్యక్రమం లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి,కాలనీ అధ్యక్షులు తిరుమల్ రావు,ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు,సిద్ధిరాములు,సుమేర్ సింగ్,గోవర్ధన్ రెడ్డి,చంద్రా రెడ్డి,శ్రీదేవి,సంజీవ్ రెడ్డి,వీరారెడ్డి,నార్లకంటి దుర్గయ్య,సాయి బాబా,నాగదీప్ గౌడ్,పాపయ్య దొర,మహేష్,శ్యామ్,శివ,హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## రెడపంగి జయ పార్థివ దేహానికి

### ఘన నివాళులు అర్పించిన టిడిపి నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర స్థానిక ఎస్ సి కాలనీకి చెందిన మధిర ఏ ఎం సి ముఠా మేస్త్రి రెడిపంగి జయ మృతిపట్ల విచారం వ్యక్తం చేస్తూ పార్థివదేహన్ని దర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ. కుటుంబ సభ్యులకు 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన తెలుగుదేశం నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఈ కార్యక్రమం లో రావి కోటేశ్వరరావు మల్లాది హనుమంతరావు చిరపంగి ఆశీర్వాదము తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ రోహిత్ రాజ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఏఎస్ఐ భాస్కర్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న %+%. భాస్కర్ కి ఐ.ఏ.ఎస్ ప్రమోషన్ వచ్చిన సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఇండస్ట్రియల్ అసోసియేషన్ తరపున కోపనాతి శాంతారావు, మల్లాడి చక్రి,అభినందనలు తెలియజేయడం జరిగింది.




## తెలుగుదేశం పార్టీ జడ్పీటిసి అభ్యర్థిగా నారపోగు రాణి ...



– తెదేపా జిల్లా నాయకులు , అంగీకరించిన టిడిపి అధ్యక్షుడు శ్రీనివాసరాజు ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం తల్లాడ మండల తెలుగుదేశం పార్టీ నుండి కేతినేని హరీష్ మాట్లాడుతూతెలుగుదేశం పార్టీ తరపున జడ్పీటిసిగా నారపోగు రాణి , కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధం కావాలి: జిల్లా నాయకులు కేతినేని హరిచంద్ర.తెలుగుదేశం ఎన్నికల సన్నాహ కసమావేశం నిర్వహించారు రానున్న స్థానిక ఎన్నికలకు టిడిపి పార్టీ నాయకత్వం సంసిద్ధం కావాలని తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు కేతినేని హరిచంద్ర పిలుపునిచ్చారు.తల్లాడ మండలంలో కేతినేని థియేటర్ ఆవరణలో మండల నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. స్థానిక ఎన్నికలకు టిడిపి నాయకత్వం సంసిద్ధం కావాలని,అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలంపై అవగాహన తెలుపుతూ ప్రచారం నిర్వహించాలని గ్రామస్థాయిలో నాయకత్వంతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకొని స్థానిక ఎన్నికల నిర్వహణపై సమగ్రంగా చర్చించుకోవాలని సూచించారు. స్థానిక ఎన్నిక నిర్వహణకుగ్రామస్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.తెలుగుదేశం పార్టీ నుండి తల్లాడ జెడ్పీటిసి ఎస్సి కావటంతో బిల్లుపాడు గ్రామం నుండి నారపోగు రాణి కి అవకాశం ఇవ్వాలని తెలుగు తమ్ముళ్లు , ప్రజలు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సరికొండ శ్రీనివాసరాజు,టిడిపి మండల నాయకులు ధూపాటి భద్రరాజు, దుగ్గినేని వెంకటేశ్వర్లు, నున్న రామారావు, నారపోగు ప్రసాద్,గొర్ల. వెంకటరత్నం,పట్టణ అధ్యక్షుడు మొక్క కృష్ణార్జున్,టెంట్ సురేష్ బాబు,మండల నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## సిజెఐ జస్టిస్ గవాయి పై దాడి చేసిన వారినికఠినంగాశిక్షించాలిమాలజన



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/ 8సమితి పినపాక నియోజకవర్గం అధ్యక్షులు చెట్టి సురేష్ డిమాండ్భారత దేశ సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సిజే బిఆర్ గవాయిపై జరిగిన దాడి కుట్రపూరితంగా చేశారని ,దాడి చేసిన వ్యక్తిపై దేశద్రోహం కేసులు నమోదు చేయాలని.రాష్ట్రపతి చేత ప్రమాణ స్వీకారం చేయించేది కూడా అదే ప్రధాన న్యాయమూర్తి, అలాంటి అత్యున్నత స్థానంలో ఉన్న న్యాయమూర్తి మీద జరిగిన దాడి రాజ్యాంగం మీద జరిగినట్లేనని, ఇలా దాడి జరిగితే యావత్ భారతదేశ ప్రజా ప్రతినిధులు ఖండించాల్సింది పోయి , ఒక్కరు కూడా నోరు మెదపడం లేదు. రాష్ట్రపతి, ప్రధాన మంత్రి,కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, ఎంపీలు కనీసం ఏ ఒక్కరు కూడా ఈ చర్యను ఖండించడం లేదు. ఎందుకని.ప్రజాస్వామ్యం మీద స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఎన్నడు జరగనంత అత్యంత నీచమైన హేయమైన దాడి ఇది, కానీ దీని పట్ల ఎవరు స్పందించకపోవడం చాలా బాధాకరం,, అంటే ఇలాంటి దాడులను ప్రజాప్రతినిధులు ప్రోత్సహిస్తున్నారా.దీన్ని బట్టి ఆలోచిస్తే భారత రాజ్యాంగం ఎంత ప్రమాదంలో ఉందో అర్థమవుతుంది... దళిత మేధావులారా ఆలోచన చేయండి.. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కోసం దళితులంతా ఏకమై మరొక ఉద్యమం చేయాల్సిన పరిస్థితి ఈ దేశంలో ఏర్పడిందని ఈ సందర్భంగా మాల జన సమితి పినపాక నియోజకవర్గ అధ్యక్షులు చెట్టి సురేష్ తెలియజేశారు ..ఈ కార్యక్రమంలో దళిత నాయకులు చెట్టి మల్లేష్, జూపల్లి ధ్రువకుమార్, ఎనోష్, కరకపల్లి డేవిడ్, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



## సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి పై దాడి కాదు భారతరాజ్యాంగంపైదాడి

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల పట్టణంలో బుధవారం దేశ అత్యున్నత మైన న్యాయస్థానం సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి పై దాడి చెయ్యడానికి సిద్ధపడటం సరి కాదని దాన్ని సనాతనం తో ముడిపెట్టడం దివాలు కోరు రాజకీయమని వెంటనే అతనిని నాన్ బెయిలబుల్ సెక్షన్ కింద అరెస్ట్ చెయ్యాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహం వద్ద వివిధ సంఘాల నాయకులు నిరసన తెలియజేసినారు ఈ సందర్భంగా డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి దేవి పోచన్న మాట్లాడుతూ సనాతన దర్మం పేరిట హింసను ప్రోత్సహస్తే సనాతన దర్మం కూడా ఒప్పుకోదని, సనాతన దర్మం పేరిట దాడులు,చంపడాలు,బెదిరింపులు బీజేపీ అధికారంలోకి వచ్చాక పెరిగాయని, సనాతన దర్మం పేరుతో రాజకీయాలు చేస్తే ప్రజలు ఒప్పుకుంటారని భావిస్తే అది తప్పుడు ఉద్దేశ్యమని కావున సనాతన ధర్మం పేరిట దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కోట్లాది హిందువులు ఆరాధించే సమ్మక్క సారలమ్మలను కించపరుస్తూ మాట్లాడిన హిందూ మతానికి తప్పుడు అర్థం ఇచ్చిన చిన్నజీయర్ ను ఏమనలేదని ఎందుకంటె అయిన బ్రాహ్మణుడని.అదే బ్రాహ్మణుడు పై ఇలాంటి దాడులు చేస్తారా అని ప్రశ్నించారు. ఒక దళిత బిడ్డ ఉన్నత స్థానంలో కూర్చోవడం సహించలేని ఆధిపత్య కుల దురహంకారమే ఆ రాకేష్ కిషోర్ ను ఉసిగొలిపిందన్న సత్యం అందరికీ అర్థమవుతుందని మరోసారి ఇలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వం కఠినమైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.ఇది న్యాయమూర్తి పై జరిగిన దాడి కాదని రాజ్యాంగం పై,బావ వ్యక్తికరణ పై జరిగిన దాడని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య, బీసీ మేధావుల ఫోరం ఉమ్మడి జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ శ్రీ రామోజీ కొండయ్య, బీసీ ఐక్యవేదిక ఉపాధ్యక్షులు రంగు రాజేశం, తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్టు సంఘం గౌరవ అధ్యక్షులు దేవి సత్యం, వివిధ ప్రజా సంఘాల నాయకులు మాడిశెట్టి సత్యనారాయణ, మొగిలి లక్ష్మణ్, కైలాసం ఎండి ఇబ్రహీం, ఎండి షబ్బీర్ పాషా, ఎండి రాహుఫ్, పొనగంటి యోసేపు, రామ్ సాగర్, ఎడ్ల కిష్టయ్య, సూరమళ్ళ రా రామచందర్, నాగమల్ల ప్రకాష్, జైపాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## కార్పోరేటర్ జగన్ దృష్టికి ఆర్జీకే సమస్యలు

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 08 ( ప్రజా గొంతుక ) జగద్గిరిగుట్ట డివిజన్ రాజీవ్ గృహకల్ప సముదాయంలో నెలకొన్న సమస్యలను నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం అధ్యక్షులు అంజయ్య ధర్మారపు, ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి కాలనీ నాయకులతో కలిసి బుధవారం స్థానిక కార్పోరేటర్ కొలుకుల జగన్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా చాలకాలంగా కాలనీలో ప్రధానంగా నెలకొన్న నీటి సమస్య, డ్రైనేజీ, విద్యుత్, పార్కుల అభివృద్ధి మౌలిక సదుపాయాల గురించి జగన్ కి వివరించారు.ఈ భేటీలో కాలనీ అభివృద్ధికి సంబంధించిన పలు సలహాలు- సూచనలు, భవిష్యత్ కార్యచరణ,ప్రణాళికలపై చర్చించారు. ఈ సందర్భంగా జగన్ సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కార దిశగా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం సభ్యులు కాలనీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న తీరును చూసి కార్పొరేటర్ జగన్ వారిని అభినందించారు.ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధి పట్ల కార్పొరేటర్ చూపిస్తున్న ఆసక్తి, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్న తీరుకు గాను కాలనీ సభ్యులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పరశురాం, ఏడుకొండలు, బాన్స్ వాడ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెరుక జగన్నాథం ఆశయసాధనకు పునరంకిత మవుదాం




వలిగొండ ప్రజా గొంతుక ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప నాయకుడు చెరుకు జగన్నాథమని ఆయన ఆశయ సాధన కోసం పునర్కితమవుధమని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు బుధవారం చెరుకు జగన్నాథం 28వ వర్ధంతి సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలో ఘనంగా నివాళులర్పించారు జగన్నాథం కోరుకున్న దోపిడి పీడనలేని వ్యవస్థను తీసుకురావడం కోసం సిపిఎం పార్టీ ముందుండి పోరాటంచేస్తుందని సిర్పంగి స్వామి అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం కొండే కిష్టయ్య కొండూరు సత్తయ్య వేముల లక్ష్మయ్య గూడూరు బుచ్చిరెడ్డి జ్ఞానబోయిన యాదగిరి కోరబోయిన మహేష్ నిలిగొండ అంజయ్య తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం09అక్టోబర్2025

# బహుజన్ సమాజ్ పార్టీ స్థానిక ఎన్నికలకు సర్వం సిద్ధం.




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో రాబోయే స్థానిక ఎన్నికల నేపథ్యంలో బుధవారం పార్టీ ముఖ్య నాయకుల అత్యవసర సమావేశంనిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్బంగా పార్టీ చర్ల మండల అధ్యక్షులు కొండా కౌశిక్ పాల్గొని మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల పరిధిలోని (12 )ఎంపీటీసీ (1)జడ్పీటీసీ స్థానాలకు అన్ని స్థానాలలో పోటీ చేస్తుందని పార్టీ ఏనుగు గుర్తు మీదనే పోటీ చేస్తామన ఆయన స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పట్ల నీతి నిజాయితీగా సమస్యల పరిష్కారం కై కొట్లాడే ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని ఇట్టి విషయం సమస్త మండల ప్రజానీకానికి తెలియనిది కాదని దీనిని ప్రజలు మరో సారి గుర్తించి బహుజన సమాజ్ పార్టీ ఎంపీటీసీ, జడ్పీటీసీ, లు గా నిలబడుతున్న అభ్యర్థులను ఆశీర్వదించి అధికారాన్ని ఇవ్వాలని ఆయన మండల ప్రజానీకాన్ని కోరారు.బహుజన జాతీ బిడ్డలు అందరు ఒక్కటైతేనే బహుజన రాజ్యం సాధ్యమౌతుందని తద్వారానే బానిసత్వం పోతుందని తద్వారానే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి ఆశయ సాధన నెరవేరుతుందని అన్నారు.ఓటు అనే ఆయుదాన్ని నోటుకు బలి చెయ్యకుండా మండల ప్రజానీకం సరైన విధంగా ఓటును వినియోగించి తమ బిడ్డల బౌషత్ కు పునాధులు వెయ్యాలని కోరారు.ఈ ప్రాంతంలో కాంగ్రెస్, బి ఆర్ ఎస్,పార్టీలు దశాబ్దాల కాలంగా అధికారంలో వున్నప్పటికి అభివృద్ధి సూన్యం అని అయన స్పష్టం చేశారు. ఇట్టి విషయాన్ని సమస్త చర్ల మండల ప్రజానీకం గమనించాలని కోరారు. బహుజన సమాజ్ పార్టీ ప్రజల యొక్క సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తుందని బహుజన సమాజ్ పార్టీకి అధికారం ఇస్తే తప్ప ఈ ప్రాంతం అభివృద్ధికీ నోచుకోదని అయన అన్నారు. బహుజన సమాజ్ పార్టీ ఎంపీటీసీ జడ్పిటిసి అభ్యర్థులను గెలిపించాలని ఆయన మరోసారి సమస్త చర్ల మండల ప్రజానీకానికి పిలుపునిచ్చారు.బహుజన సమాజ్ పార్టీ సిద్ధాంతం నచ్చి పార్టీ కార్యక్రమాల పట్ల ఆకర్షితుడై సింగసముద్రం గ్రామ నివాసి సోయం శ్రీమూర్తులు పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు కొండ కౌశిక్ ఆయనకు పార్టీ కండువా కప్పి గౌరవంగా పార్టీలకు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, కార్యదర్శి గుర్రాల విజయ్,కొశాధికారి భాష, పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ చెన్నం పవన్, పార్టీ మండల నాయకురాలు ఈ సి మెంబెర్ పంబీ కుమారి, ములకల సాయి, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ పథకం అమలు:

ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 8/ కొత్తగూడెం: సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు మరియు వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలనే ఉద్దేశంతో, వారికి ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేసే ప్రక్రియ కొత్తగూడెం రీజియన్‌లో



ప్రారంభమైంది.సింగరేణి సంస్థ ఛైర్మన్ %ఢ% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్ చొరవతో సంస్థ వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికులకు ఈ సౌకర్యం కల్పించబోతున్నారు. ఇందులో భాగంగా, పైలట్ ప్రాజెక్టు కింద కొత్తగూడెం రీజియన్‌లోని కార్పొరేట్ మరియు కొత్తగూడెం ఏరియాల పరిధిలోని నాన్-మైనింగ్ కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ సదుపాయం కల్పించడానికి వారి సభ్యత్వ రిజిస్ట్రేషన్ నమోదు కార్యక్రమాన్ని బుధవారం (08.10.2025) సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. ఈ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నేడు (08.10.2025) మరియు రేపు (09.10.2025) కూడా జరుగుతుంది.జీఎం (పర్సనల్) ఐఆర్ %ఢ% పిఎం కవితా నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, ఈ ఈఎస్ఐ పథకం ద్వారా కాంట్రాక్టు కార్మికులకు వైద్య సదుపాయంతో పాటు బీమా సౌకర్యం కూడా ఉంటుందని తెలిపారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల నెల జీతం ?21,000 లోపు ఉండాలి. మొదటి దశ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో, 10 లేదా అంతకంటే ఎక్కువ మంది కాంట్రాక్టు ఉద్యోగులు గల కాంట్రాక్టర్లకు మాత్రమే అవకాశం కల్పించారు. రెండవ దశలో 10 మంది కంటే తక్కువ కాంట్రాక్టు ఉద్యోగులు గల కాంట్రాక్టర్లకు కూడా అవకాశం కల్పించడానికి ప్రయత్నిస్తామని జీఎం కవిత నాయుడు తెలిపారు.నాన్-మైనింగ్‌లో పనిచేస్తున్న అర్హత కలిగిన కాంట్రాక్టర్లు మరియు వారి ఉద్యోగులు తమ సంబంధిత నోడల్ అధికారులతో సంప్రదించి ఈ రిజిస్ట్రేషన్ సదుపాయాన్ని సద్వినియోగం

# మీరఖాన్పేట్‌లో కాంగ్రెస్ బాకీ కార్డు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



"మహేశ్వరం మెడికల్ కాలేజ్ ఎక్కడ?" ం సబిత ఇంద్రారెడ్డి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 8:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలం మీరఖాన్పేట్ గ్రామంలో "గడప గడపకు కాంగ్రెస్ బాకీ కార్డు" కార్యక్రమంలో బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి బి పాల్గొన్నారు.కార్యక్రమంలో మాట్లాడుతూ ఆమె ప్రస్తుత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.సబిత పేర్కొన్నారు ం "ఈ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడిచినా ఇచ్చిన 420 హామీలలో ఒక్కటీ అమలు కాలేదు. గత ప్రభుత్వ పథకాలదే ప్రజలకు ఇప్పటికీ లబ్ధి. అబద్ధాలతో రోజులు గడిపే ప్రభుత్వమిది" అని అన్నారు.ఆమె ఉదాహరణగా వివరించారు మహిళలు ఇప్పటికీ గత ప్రభుత్వంలో పంపిణీ చేసిన బతుకమ్మ చీరలనే ధరించి స్వాగతం పలికారని, అలాగే దళిత బంధు పథకం ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలు తమ కారు ద్వారా ప్రతిరోజు ఆదాయం వెయ్యి రూపాయల ఆదాయం పొందుతున్నానని లబ్ధిదారుడు సబితమ్మతో పేర్కొన్నాడు.ం "ఇలాంటి పథకాలే ప్రజలకు నిజమైన మేలు చేశాయి.కానీ ఈ ప్రభుత్వం కొత్తగా ఏం చేసింది?" అని ఆమె ప్రశ్నించారు.అదేవిధంగా, రెండు మూడు రోజుల కిందట వచ్చి ప్యూచర్ సిటీ ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ని ఉద్దేశిస్తూ సబిత ఇంద్రారెడ్డి ప్రశ్నించారు ం "మహేశ్వరం మెడికల్ కాలేజ్ ఎక్కడ? ఫ్యూచర్ సిటీ పక్కనే ఉన్న మెడికల్ కాలేజ్ నిర్మాణం ఎందుకు నిలిపివేశారు?ఆ కాలేజ్ ఏర్పడితే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెంది ఉండేదని, ప్రజలకు వైద్య పరంగా ఎంతో మేలు కలిగేది. కానీ దానిని కూడా రద్దు చేశారు," అని ఆమె వ్యాఖ్యానించారు.మీరఖాన్పేట్ ప్రధాన రహదారి విషయంలో కూడా ఆమె ప్రభుత్వం వైఖరిని ప్రశ్నించారు "కేసీఆర్ హయాంలో ఫార్మసిటీ రోడ్డు 75 శాతం పూర్తయింది.మిగిలిన 25 శాతం ఎందుకు పూర్తి చేయడం లేదు?ఫోర్త్ సిటీ ప్రాజెక్ట్‌లో భాగమైన ఈ రోడ్డు నిర్మాణాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు?" అని ఘాటుగా స్పందించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి గట్టి బుద్ది చెప్తారని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక మా మాజీ ప్రజా ప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# విద్యార్థి దశలో ఆటలు ఎంతో ముఖ్యం: కేఎల్ఆర్

చదువుతోపాటు క్రీడలకు సీఎం రేవంత్ ప్రాధాన్యంమనసికంగా ధృడంగా ఉండాలంటే శరీరక వ్యాయమం చేయాలితుక్కుగూడలో స్టేట్ స్కేటింగ్ పోటీలను ప్రారంభించిన లక్ష్మారెడ్డి. (ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 8:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ మున్సిపాలిటీలో కేఎల్ఆర్ మాట్లాడుతూ పిల్లలు, పెద్దలు మానసికంగా ధృడంగా ఉండాలంటే క్రీడలు ఎంతో ముఖ్యమని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ తుక్కుగూడ కేఎల్ఆర్ కార్యాలయం దగ్గర జరుగుతున్న 12వ తెలంగాణ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ రోలర్ స్కేటింగ్ కాంపిటేషన్స్ ను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి లక్ష్మారెడ్డి ప్రారంభించారు.చిన్నారులు ఉత్సాహంగా స్కేట్స్ తో పరుగులు తీశారు. క్రీడల్లో గెలవాలన్న తపన, పట్టుదల, ఏకాగ్రత జీవితంలోనూ ముఖ్యమన్నారు.చదువుతోపాటు నేటి యువతరానికి ఆటలు ఎంతో ముఖ్యమని కిచ్చెన్న అన్నారు. ప్రతీ బడిలో ఆటస్థలం ఉండేలా చూడాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ కు అధిక ప్రాధాన్యం ఇస్తుందని గుర్తు చేశారు.ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతీ చిన్న, పెద్ద తేడా లేకుండా వ్యాయమం చేయాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, స్కేటింగ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఈఎస్ఐ రిజిస్ట్రేషన్ పై అవగాహన సదస్సు




ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 8 /కొత్తగూడెం: సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ %ఢ% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశానుసారం, సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ (ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్) సౌకర్యాన్ని కల్పించే ప్రక్రియ కొత్తగూడెం రీజియన్‌లో వేగవంతమైంది. దీనిలో భాగంగా, కొత్తగూడెం మరియు కార్పొరేట్ ఏరియాలకు చెందిన కాంట్రాక్టర్లకు మరియు కాంట్రాక్ట్ ఉద్యోగులకు అవగాహన సదస్సుతో పాటు సభ్యత్వ రిజిస్ట్రేషన్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు దిశానిర్దేశంలో, బుధవారం 08.10.2025 నాడు సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో ఉదయం 10:00 గంటల నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమైంది. నేడు 08.10.2025 మరియు 09.10.2025 కూడా ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగనుంది. కాంట్రాక్ట్ కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సదుపాయాలు, బీమా సౌకర్యం కల్పించడం. ఈ మొదటి దశలో ?21,000 నెలసరి జీతం కన్నా తక్కువ జీతభత్యం కలిగి, 10 మంది లేదా అంతకన్నా ఎక్కువ కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉన్న కాంట్రాక్టర్లకు మాత్రమే అవకాశం కల్పించారు. హైదరాబాద్‌కు చెందిన ఈఎస్ఐసీ (%జూ×జ%) అధికార బృందం ఈ అవగాహన సదస్సును నిర్వహించింది.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నుండి పాల్గొన్న డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు మాట్లాడుతూ, కాంట్రాక్ట్ కార్మికుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని, వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తొలి అడుగుగా సింగరేణి యాజమాన్యం ఈఎస్ఐ సౌకర్యాన్ని అందిస్తోందని తెలిపారు. ఈ సౌకర్యం ద్వారా కాంట్రాక్ట్ కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులు మెడికల్ సదుపాయాలు పొందవచ్చని తెలియజేశారు.అలాగే, ఈఎస్ఐ సభ్యత్వ రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియను అర్హత కలిగిన కాంట్రాక్టర్లు మరియు కార్మికులు వారం రోజులలోగా పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ అవగాహన సదస్సు మరియు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అర్హులైన కాంట్రాక్టర్లు, కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ మరియు సంబంధిత సింగరేణి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించండి

జరగబోయే సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి అభ్యర్థులను గెలిపించాలి సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతల సుదర్శన్ పిలుపు చౌటుప్పల్ : (ప్రజా గొంతుక న్యూస్)ప్రజాప్రతినిధులుగా సిపిఎం ప్రాతినిధ్యం వహించిన గ్రామాలలో, మండలాలలో ఎలాంటి అవినీతికి తావులేకుండా గ్రామాల, మండలాల సమగ్రాభివృద్ధి ధ్యేయంగా పనిచేశారని అన్నారు. నిరంతరం గ్రామాల్లో ఉన్న రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు, కార్మికుల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలలో ముందుండి పని చేశారని తెలిపారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు డబ్బుకు, మద్యం, అలవికాని హామీలకు మోసపోకుండా నిరంతరం ప్రజల సమస్యలే



ఎజెండాగా పని చేస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సీపీఎమ్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు సుదర్శన్ కోరారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశవాదులు తరిమికొట్టి నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం అభ్యర్థులను ఆదరించి గెలిపించండి.

# నీటి సమస్య తీర్చేందుకు కృషి చేస్తున్న నవీన్ గుప్తా.





శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్8:మెదక్ జిల్లా. మండల కేంద్రమైన శివంపేట ప్రజల నీటి సమస్యను తీర్చుటకై సొంత నిధులతో రెండు కొత్త బోరు మోటర్ సెట్లు సమకూర్చిన నవీన్ గుప్తా మిషన్ భగీరథ పైప్ లైన్ కెనాల్ లో (కాలువ) పగిలిపోయి గత కొన్ని రోజులుగా శివంపేట మండల కేంద్రంలో మిషన్ భగీరథ నీరు నిలిచిపోయినాయి. పైపులైన్ కాలువలో ఉన్నందున వరద ప్రవాహం ఎక్కువగా ఉండటం వలన మరమ్మతులకు సాధ్యం కావడం లేదు. శివంపేట గ్రామపంచాయతీలో గత పాలకుల నిర్లక్ష్యం మూలాన ప్రత్యామ్నాయంగా సిద్ధంగా ఉంచుకోవలసిన బోరు మోటర్లు పైపులైన్లు లేనందున శివంపేట మండల కేంద్రంలో ప్రజలు మంచినీటి కోసం ఇబ్బంది పడుతున్న విషయం కార్యకర్తల ద్వారా తెలుసుకున్న శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పులిమామిడి నవీన్ గుప్తా గారు తన సొంత నిధులతో సుమారు 80000 వేల రూపాయలు వెచ్చించి బురద బాటలో గల బోరుకు (7.5) నూతన మోటారు, పది స్టేజీల నూతన పంపు, నూతన స్టార్టర్, నూతన కేబుల్ వైర్ సమకూర్చినారు. మరియు ఎస్సీ కాలనీలో గల బోరులో మోటారు , పంపు, కేబుల్ వైరు, స్టార్టర్ పూర్తిగా చెడిపోయినాయి. ఎస్సీ కాలనీలో కూడా నూతన (1.5) మోటార్ సెట్, నూతన కేబుల్ వైరు , స్టార్టర్ సమకూర్చినారు . నవీన్ గుప్తా గారి ఆదేశానుసారం రెండు మోటార్ పంపుసెట్లను పివిఎన్ఆర్ యువసేన సభ్యులు దగ్గరుండి బిగింప చేసినారు.శివంపేట గ్రామ ప్రజల నీటి సమస్యను తెలుసుకొని తన సొంత నిధులతో నూతన మోటర్లు సమకూర్చి, ఇబ్బంది తీర్చిన నవీన్ గుప్తా గారికి శివంపేట గ్రామ ప్రజలు మరియు ఎస్సీ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఎస్సీ కాలనీవాసులు, మరియు పివిఎన్ఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం పై అవగాహనసదస్సు



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు మండలం లోని కోప్పోలు అంగన్వాడీ కేంద్రం లో ఐసీడీస్ సూపర్ వైజర్ సువర్ణ పౌష్టిక ఆహారం పై చిన్నారుల తల్లులకు అవగాహనా సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాల తో కూడిన ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు పుట్టిన బిడ్డ కు వెంటనే ముర్రుపాలు తాపాలని ప్రతి రోజు తీసుకునే ఆహారంలో ఆకుకూరలు తీసుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పట్ల శ్రద్ధ చూపాలని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ యాదమ్మ ఏ యన్ ఎమ్ సాలమ్మా తదితరులు పాల్గొన్నారు

# కుల గణన సర్వే బకాయిలు చెల్లించని యెడల సామూహికంగా ఎన్నికల విధుల బహిష్కరణ



ప్రజా గొంతుక ప్రతినిధి (మల్దకల్) గత సంవత్సరం నవంబర్లో చేసిన కులగణన సర్వే రెమ్యూనరేషన్ బకాయిలను స్థానిక ఎన్నికల లోపు చెల్లించాలని కోరుతూ గౌరవ మల్దకల్ మండల ఎంపీడీవో ఆంజనేయులు రెడ్డి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సర్వే చేసిన మండల ఉపాధ్యాయులు, పంచాయితీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రపంచ ఆహార దినోత్సవం కాదు ఇది ప్రపంచ ఆకల దినంగా పాటించాలి

–తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో... –జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8 ప్రజా గొంతుక.తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ అక్టోబర్ నెలలో చేప ట్టిన16 రోజుల కార్యక్రమంలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కొత్తపల్లి గ్రామంలో మహే శ్వరమ్మ, ఇంటిదగ్గర ప్రపంచ ఆకలిదినం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో వ్యవసాయ మరియు ఉపాధి హామీ కూరగాయల విత్తనోత్పత్తి తోటలో పనిచేస్తున్న కూలీలు గుర్రం బాయ్ నరసమ్మ, సుశీలమ్మ,పద్మ, కిరణమ్మ,నవీన,తెలుగు తిమ్మప్ప,రాజరత్నము, కుబేరు వీరేష్,నంద్యాల నరసింహులు, సంసోను చంద్రకళ, గౌతమిలు వారందరూ 25 మంది పాల్గొని కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడి..డిమాండ్లు చేయడం జరిగింది కూలీలను కార్మికులుగా గుర్తించి కార్డులు ఇవ్వాలి వ్యవసాయ కూలీలలు అనుప్ర దేశములు ప్రమాదం సంభవించును భీమ సౌకర్యం కల్పించారు మెరుగైన వైద్యం చూపించుకోవడానికి ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి కూలీలకు5000 పెన్షన్ కూలీలకు ఇవ్వాలి కూలి పని చేసి కొట్టిం పోసించుకునే మహిళా కూలీలకు ప్రసూతి ప్రయోజనం కింద నెలకు పదివేల చొప్పున ఐదు నెలలకు 50 వేల రూపా యలు ఇవ్వాలి కుటుంబానికి జాబ్ కార్డు కాకుండా వ్యక్తిగత జాబ్ కార్డు ఒక వ్యక్తికి ?200 రోజులు పని కల్పించే జాబ్ కార్డు ఇచ్చి పని కల్పించాలి అని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# వడ్డెర సంఘం అధ్యక్షుడిగా దండుగుల స్వామి, సోషల్ మీడియా ఇంచార్జ్ గా పీట్ల శివ కుమార్



కుత్బుల్లాపూర్ అక్టోబర్ 08 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ వడ్డెర సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సమాజ ఐక్యతను కాపాడుతూ.. అభివృద్ధి కార్యక్రమాలకు మరింత వేగం తీసుకురావాలనే ఉద్దేశంతో సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు దండుగుల స్వామిని కుత్బుల్లాపూర్ వడ్డెర సంఘం అధ్యక్షుడిగా, పీట్ల శివకుమార్‌ను సోషల్ మీడియా ఇన్ ఛార్జ్ గా నియమిస్తూ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు పీట్ల శ్రీధర్ అధికారికంగా నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన దండుగుల స్వామి మాట్లాడుతూ.....వడ్డెర సమాజానికి గౌరవం, ఆత్మగౌరవం తీసుకురావడం నా మొదటి కర్తవ్యంగా భావిస్తున్నానని, సమాజ అభివృద్ధి కోసం ప్రతి సభ్యుడి సహకారంతో కృషి చేస్తానన్నారు. ఈ బాధ్యతను నాకు నమ్మకంతో అప్పగించిన జాతీయ అధ్యక్షులు పీట్ల శ్రీధర్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.సోషల్ మీడియా ఇంచార్జ్‌గా నియమితులైన పీట్ల శివకుమార్ మాట్లాడుతూ... “వడ్డెర సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను వెలుగులోకి తేవడమే కాకుండా, సోషల్ మీడియా ద్వారా సమాజ ఐక్యతను పెంపొందించడమే తన లక్ష్యమని, వడ్డెర యువతలో అవగాహన, చైతన్యం పెంపొందించే దిశగా ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతామని తెలిపారు.జాతీయ అధ్యక్షులు పీట్ల శ్రీధర్ మాట్లాడుతూ “వడ్డెర సమాజం రాష్ట్ర రాజకీయాల్లో మరింత ప్రాధాన్యం పొందాలంటే యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కుత్బుల్లాపూర్ పరిధిలో దండుగుల స్వామి, పీట్ల శివకుమార్ లాంటి చురుకైన నాయకులు బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. వీరి నాయకత్వంలో వడ్డెర సమాజం మరింత బలోపేతం అవుతుంది” అని విశ్వాసం వ్యక్తం చేశారు. సమాజ అభివృద్ధి, సామాజిక న్యాయం, రాజకీయ భాగస్వామ్యం కోసం వడ్డెర సంఘం కృషి చేస్తున్న తరుణంలో ఈ నియామకాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయన్నారు. కుత్బుల్లాపూర్ పరిధిలో వడ్డెర సమాజం ఒకే గొంతుతో ముందుకు సాగుతూ, తమ ఉనికిని రాష్ట్ర రాజకీయ పటంలో బలంగా ముద్రించాలనే సంకల్పంతో ముందుకు సాగుతోందన్నారు. వడ్డెర సంఘం నాయకులు, యువత సంఘం సభ్యులు దండుగుల స్వామి, పీట్ల శివకుమార్‌లకు శుభాకాంక్షలు తెలిపారు.



# బాల కార్మికులను పాఠశాలలో చేర్పించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ...

–జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో...– జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8( ప్రజా గొంతుక ):రెస్క్యూ ఆపరేషన్ లో భాగంగా ధరూర్ మండలం పరిధిలో పొలాలలో పనిచే స్తున్న ముగ్గురు బాల కార్మికులను గుర్తిం చి, సంబంధిత పాఠశాలలో చేర్పించా రు.అలాగే పాతపాలెం లోని పొలం లో పనిచేస్తున్న ఒక బాల కార్మికుడిని డ్రాపౌట్ గుర్తించి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ సభ్యులు మరియు చైల్డ్ చిల్డ్రన్ డిపార్ట్మెంట్ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశా లలో అందించబ డుతున్న మధ్యాన్న భోజనంలో ఆహార నాణ్యత, విద్యార్థులకు మెనూ ప్రకారం ఫాలో కావాలని తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని తెల్సుకు న్నారు. ఈ సందర్భంగా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ మాట్లా డుతూ,”బాలల శ్రమ నేరంగా మాత్రమే కాకుండా, వారి భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదక రమైన అంశం. ప్రతి ఒక్కరూ దీనిపై చైతన్యం కలిగి ఉండాలి” అని అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ శ్రీ వి. రాజేందర్, శ్రీ బి. శ్రీనివాసులు, శ్రీ డి. లక్ష్మణ స్వామి మరియు చైల్డ్ వెల్ఫేర్ అధికారులు జయన్న, సురేష్లు పాల్గొన్నరు.

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ఘన సన్మానం





చౌటుప్పల్‌బీ (ప్రజా గొంతుక న్యూస్ )చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్,మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మనవరాలు పుట్టిన సందర్భంగా హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో,శాలువాతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బత్తుల విప్లవ్ గౌడ్,కొనుగోలు చేసిన నూతన వాహనాన్ని ఎమ్మెల్యే తన డ్రైవ్ తో ప్రారంభించి,బత్తుల విప్లవ్ గౌడు కు శుభాకాంక్షలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పాశం సంజయ్ బాబు, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్,నాయకులు కొండూరు వెంకటయ్య, కొయ్యడ సైదులు గౌడ్, కామిశెట్టి భాస్కర్ గుప్తా, అంతటి బాలరాజు గౌడ్,పాక చిరంజీవి,రావుల స్వామి, కొరగోని లింగస్వామి,ఎండి కరీం,తొర్పునూరి రవి గౌడ్, బొంగు శ్రీనివాస్ గౌడ్,కేతరాజు రాజు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడాకారులను ప్రోత్సహించిన

## మద్దెలబండ ఆలయ చైర్మన్ సిద్దు నాయుడు

ప్రజా గొంతుక ప్రతినిధి (మల్దకల్) శ్రీ శ్రీ శ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగామద్దెలబండ గ్రామంలో గ్రామ స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగింది దానికి సహకరించిన దాతలు(మొదటి బహుమతి) మనోహర్ నాయుడు 3,016 /-(రెండవ బహుమతి) మీసేవ సిద్దు నాయుడు (ఆలయ చైర్మన్)2016/- నగదును ప్రైజ్ మనీ గా ఇచ్చారు. అలాగే వాలీబాల్ కిట్ మరియు బాల్ కూడా ఆలయ చైర్మన్ సిద్దు బహుకరించారు , ఇటువంటి క్రీడలను ప్రోత్సహించాలని క్రీడాకారులు కోరారు.దానికి వారు మా సపోర్ట్ ఎప్పుడూ ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమం విజయవంతం చేసిన మేనేజ్మెంట్ కి అలాగే సహకరించిన దాతలకు క్రీడాకారులందరూ కృతజ్ఞతలు తెలియజేశారు.

# బోనకల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకిషాక్ఇచ్చినకాంగ్రెస్కార్యకర్తలు



ప్రజా గొంతుక న్యూస్ బోనకల్/ ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన కాదు నాయకులు పరిపాలన నడుస్తుంది.స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తాము బోనకల్ మండల కేంద్రం నుండిఈ మధ్యకాలంలో హైదరాబాద్ వెళ్లి భట్టి విక్రమార్క తో కాంగ్రెస్ కండువాలు కప్పుకున్న కొంతమంది కాంగ్రెస్ కార్యకర్తలు మంగళవారం సాయంత్రం బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. టిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పుకున్న వారిలోమరిదు శ్రీను మరిదు వెంకటి బానోతు వెంకటేశ్వర్లు మోర్ల రమేష్, మంద వెంకయ్య, మోర్ల మురళి మరిదు గోపి ఎరుకల శ్రీను. మరి కొన్ని కుటుంబాలతో కలిసి 12 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ఆ పార్టీ బోనకల్ మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు, బోనకల్ గ్రామ అధ్యక్షుడు గుండపనేని సుధాకర్ రావు, గ్రామ ప్రధాన కార్యదర్శి తేలూరు రమేష్ లు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సరైన పద్ధతిలో తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించలేకపోతుందని, ప్రజా పాలన అంటూ కేవలం నాయకులు పరిపాలన చేసుకుంటూ... ఇచ్చిన హామీలను విస్మరించి కేవలం తెలంగాణలో నాయకుల పరిపాలన మాత్రమే నడుస్తుందని రాబోయే స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని కొత్తగా చేయండి సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మాజీ జడ్పిటిసి బానోతు కొండ యార్లగడ్డ చిన్న నరసింహ యార్లగడ్డ రమేష్ గంగుల పుల్లయ్య మోర్ల శ్రీను మోర్ల నరసింహారావు మంద రమణ మరిదు శేషు యార్లగడ్డ శ్రీను మరీదు కృష్ణయ్య మరియు కార్యకర్తలు సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజా

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

గురువారం09అక్టోబర్2025

# 2025-27 రిటైల్ మద్యం దుకాణాల కేటాయింపుకు దరఖాస్తుల స్వీకరణ .ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి.



ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి/ రిపోర్టర్ నూక రాందాసు తెలంగాణ రాష్ట్ర మద్యనిషేధ , ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 2025-27 సంవత్సరాలకు రిటైల్ మద్యం దుకాణాల కేటాయింపునకు నోటిఫికేషన్ విడుదల చేయబడిందని పెద్దపల్లి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హత కలిగిన అభ్యర్థులు రూ. 3,00,000/- (నాన్ రిఫండబుల్) దరఖాస్తు రుసుముతో జిల్లా ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ ఆఫీసర్, పెద్దపల్లి వద్ద తమ దరఖాస్తులు సమర్పించవచ్చు. దరఖాస్తు చేసుకునే వారికి కనీస వయస్సు 21 సంవత్సరాలు ఉండాలి. ఒక్క వ్యక్తి ఎన్ని మద్యం దుకాణాల కైన వేసుకొనే అవకాశం కల్పించబడుతుంది. దరఖాస్తుతో మూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు,లేదా పాన్ కార్డు విద్యా ధ్రువీకరణలు,కుల ధృవీకరణ పత్రం లేదా సెల్ఫ్ డిక్లరేషన్ ధరకాస్తు (గౌడ/ఎస్.సి) కలిగి ఉండాలని తెలిపారు. రెండేళ్ల కాలానికి లైసెన్స్‌లు 01-12-2025 నుంచి 30-11-2027 వరకు అమలులో ఉంటాయి. దరఖాస్తులు 26-09-2025 నుండి 18-10-2025 వరకు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు స్వీకరించబడతాయి. మద్యం షాపు దక్కించుకున్న వ్యక్తి 15/11/2025 వరకు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు కార్యాలయంలో అందించాలని, జిల్లా ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ అధికారి కార్యాలయం, వ్యవసాయ మార్కెట్ ప్రాంగణం, ఎల్.ఐ.సి. భవనం ఎదురుగా, పెద్దపల్లి వద్ద దరఖాస్తులు స్వీకరిస్తారని అన్నారు.వివరాలకు అధికారిక వెబ్‌సైట్ %ఫ్ట్రజూం:7/స్త్రఎఙ్రీ.వశ్రీఖఅస్త్రఖఱ.స్త్రశీజ.అఱ/ం/అఅనవఱ.జూఫ్త్రజూ/ంఙవ/శ్రీశీస్త్రఱఅ% ను లేదా వివరాలకు డి.పి.ఈ.వో....8712658814,ఎస్.హెచ్.ఓ పెద్దపల్లి...8712658817,ఎస్.హెచ్.ఓ రామగుండం...8712658818,ఎస్.హెచ్.ఓ సుల్తానాబాద్...8712658819,ఎస్.హెచ్.ఓ మంథని...8712658820 నెంబర్లలోసంప్రదించాలని, కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయనైనదని, అక్టోబర్ 18 తేదీలలోపు అప్లై చేయాలని, చివరి రోజు రద్దీ ఎక్కువగా ఉంటుందని, తమ దరఖాస్తులను నిర్ణీత గడువు లోగా సమర్పించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖ డైలీ వేజ్ వర్కర్లను పర్మిట్ చేయాలి:

27వ రోజు కొనసాగుతున్న నిరావాదిక సమ్మె ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్లో పనిచేస్తున్న డైలీ వేజ్ కాంటినింజెంట్ వర్కర్ల సమస్యల పరిష్కారం కొరకై బుధవారం మధిర ఎస్టి గర్ల్స్ హాస్టల్ ముందు ఎస్టి గర్ల్స్, ఎస్టీ బాయ్స్ హాస్టల్ డైలీ వేజ్ వర్కర్లు 27వ రోజు నిరవాదిక సమ్మె ను నిర్వహించారు.ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ వర్కర్లను పర్మినెంట్ చేయాలి, టైం స్కేల్ పెంచాలి, ఇప్పటివరకు జిల్లా కలెక్టర్ గెజిటెడ్ ప్రకారం జీతాలు చెల్లించాలి మరణించిన వారి స్థానంలో కుటుంబ సభ్యులకు పని కల్పించాలి పూర్తి కాలం పనిచేస్తున్న వారందరికీ పూర్తి వేతనాలు ఇవ్వాలి అని పలు డిమాండ్లతో కూడిన నిరావధిక సమ్మెను చేపట్టాం.మా డిమాండ్లు పరిష్కారం అయ్యేవరకు ఈరోజు నుండి హాస్టల్లో వంట బంద్ చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కె.పద్మఈ.శాంత, పి.మరియమ్మ భారతి సలీమా ఆర్. గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య జన్మదిన వేడుకలు

చౌటుప్పల్ (ప్రజా గొంతుక న్యూస్) జన హృదయ నేత రైతన్నల నేస్తం కోమటిరెడ్డి రాజన్న ఆశయాల సారధి చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.



చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ను కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజులలో ఇంకా పెద్దపెద్ద పదవులు అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్ షాది ఖానా చైర్మన్ కరీం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాశం సంజయ్ బాబు,మోగదాల రమేష్ గౌడ్ బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ ఎక్స్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య మాజీ కౌన్సిలర్ కొరకోని లింగస్వామి కామిశెట్టి శైలజ భాస్కర్ గుప్తా వీరమల్ల సత్తయ్య గౌడ్ తూర్పునూరు రవి గౌడ్ తదితరులు జన్మదినం వేడుకలలో పాల్గొన్నారు.

# మండల విద్యాశాఖ అధికారి మండలంలోని వివిధ పాఠశాలలను పర్యవేక్షించారు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపినపాక మండల ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/8 విద్యాశాఖ అధికారి కొమరం నాగయ్య ఈరోజు పినపాక మండల పరిధిలోని జడ్.పి.హెచ్.ఎస్ జానంపేట, యుపిఎస్ భూపతిరావుపేట, పిఎస్ ముకుందాపురం, పిఎస్ జానంపేట, యుపిఎస్ చేగర్షశల, పిఎస్ రెడ్డిగూడెం మరియు



పిఎస్ దుగునేపల్లి పాఠశాలలను సందర్శించడం జరిగింది.ఈ సందర్శనలో భాగంగా పాఠశాలలోని మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును, ఉచిత యూనిఫామ్ పంపిణీ పరిశీలన, పాఠశాల తరగతి గది పర్యవేక్షణ, గ్రంథాలయ పుస్తకాల నిర్వహణ, ఎఫ్ ఎల్ ఎన్ వర్క్ సీడ్స్, ఎఫ్ ఆర్ ఎస్ ఏపీపీనందు పాఠశాలల యొక్క ఉపాధ్యాయుల మరియు విద్యార్థుల హాజరు తీరును పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్శనలో ఉపాధ్యాయులు కృష్ణ , సి ఆర్ పి - డి ముఖేష్ పాల్గొన్నారు

## మాజీ వార్డు సభ్యురాలు బైరపాక అనసూయ

# పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ సర్పంచ్ మునిగెల రాజు

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:ధర్మసాగర్ మండలం మల్లక్ పల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యురాలు బైరపాక అనసూయ అనారోగ్యంతో మరణించడంతో, బిఆర్ఎస్ పార్టీ ధర్మసాగర్ మండల అధ్యక్షుడు మల్లక్ పల్లి మాజీ సర్పంచ్



మునిగెల రాజు ముదిరాజ్ బుధవారం ఆమె నివాసానికి చేరుకున్నారు.అనసూయ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆయన, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా తనవంతుగా ఆ కుటుంబానికి 5000/- ఆర్థికసాయం అందించారు. అనసూయ తో ఉన్న తన స్నేహాన్ని, సేవాస్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచులు దాసరి సుధాకర్, బైరపాక సామెల్, మాజీ చెక్‌పవర్ శాగంటి శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు ఓదెల సంపత్, దర్శనాల నవీన్, తాటికాయల యాదమ్మ, బిఆర్ఎస్ మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు తాటికాయల కొమురయ్య, అలాగే బైరపాక కనుకస్వామి, దర్శనాల మొండయ్య తదితరులు పాల్గొన్నారు....



# అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమం

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 08:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని కోళ్ల పడకల్ గ్రామపంచాయతీ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఓట్ చోరీ సంతకాల సేకరణ కార్యక్రమం ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ,సోలిపేట అనంతరెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు జాలకృష్ణ,పిఎసిఎస్ డైరెక్టర్ నాగుల సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ.ఎల్ ఆర్ కిషన్ గౌడ్,జాల చంద్రమౌళి,ఆవుల రవీందర్, ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షులు చేపాంగి ప్రవీణ్, మాజీ సర్పంచ్ నందిగామ యాదయ్య,చేపంగి జంగయ్య,నందిగామ కృష్ణ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కట్టెల రాజశేఖర్,కృష్ణారెడ్డి,రత్నం, చేపండి జంగయ్య,మల్లేష్,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు,మహేశ్వరం మండల సీనియర్ నాయకులు,మార్కెట్ కమిటీ సభ్యులు, బూత్ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎస్సీ/బీసీ సెల్ నాయకులు,మైనార్టీ నాయకులు, మాజీ జెడ్పిటిసిలు,మాజీ ఎంపీపీలు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,మాజీ వార్డు సభ్యులు,కాంగ్రెస్ కార్యకర్తలు,అనుబంధ సంఘాల నాయకులు.



# నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్ పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి 2 లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసిల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్08 పటాన్చెరు ఆపద కాలంలో మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు గుమ్మడిదల మున్సిపాలిటీకి చెందిన గోనె ఉమారాణి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉమారాణి వైద్య చికిత్స నిమిత్తం మంజూరైన 2 లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసి మంజూరు చేసింది ఈ మేరకు మంగళవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ ఎల్ఓసి అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎల్ఓసి లతోపాటు సీఎంఆర్ చెక్కులు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నమని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు కుమార్ గౌడ్ సుధాకర్ రెడ్డి సీనియర్ నాయకులు మంద బాల్ రెడ్డి పాల్గొన్నారు

# శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో భాగవత ప్రవచనాలు

ప్రజా గొంతుక ప్రతినిధి (మల్దకల్) ప్రముఖ పుణ్యక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో ఈనెల 8 నుండి 14 వరకు భాగవత ప్రవచనాలు పురాణ ప్రవచనాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారంపరమాల సురేంద్ర చారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రముఖ ప్రవచనకర్త రాయచూర్ బజ్జి జయ తీర్థ చారి భాగవత ప్రవచనాలను పురాణ ప్రవచనాలను దేవాలయ ఆవరణలోని శ్రీ శేషదాసుల



మండపంలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ వారం రోజులపాటు భాగవత సప్తహ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కలశస్థాపన పుణ్యావాచనం శ్రీ రాముల వారి పూజ తీర్థ ప్రసాద వితరణ జరిగాయి. ఉదయం 11:30 నుండి సాయంత్రం 6 గంటల వరకు భాగవత పురాణ ప్రవచనాలు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో సత్య చంద్రారెడ్డి శేషదాస వంశీయులు ధీరేంద్ర దాస్ పట్వారి అరవిందరావు మధుసూదనాచారి రమేష్ రవి వెంకోబారావు అశోక్ చంద్రశేఖరరావు బాబురావు తదితరులు పాల్గొన్నారు.



# -వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి...

- ట్రాఫిక్ రూల్స్ ఎస్సైబాలచంద్రుడు- జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ రూల్స్ ప్రతి వాహనదారులు తప్పక పాటిం చాలి అని ఆయన మాట్లా డు తూ..ఎస్సై బాలచంద్రుడు వాహనా దారులను నేడు డ్రింకింగ్,డ్రైవింగ్,నెంబర్ ప్లేట్,లైసెన్స్, త్రిబుల్ రైడింగ్, వంటివి ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ పాటిం చకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరు పాటించినట్లయితే మనకు మన మీద అవగాహన ఉన్నట్లు అని ఆయన గుర్తు చేశారు. అలాగే ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ఎన్నో ప్రాణాలను కాపాడిన వారు అవుతాము మరియు మన ప్రాణానికి మనకు రక్షణ ఉంటుంది అని తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పిడుగుపాటుకు ఇల్లు దగ్ధం

ప్రజా గొంతుక అక్టోబర్ 8 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధిములకలపల్లి:మండలంలో బుధవారం సాయంత్రం ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిసింది.ముకమామిడి గ్రామంలో కుప్పాల మూలికేశ్వరావు,వేణి దంపతుల ఇంటిపై పిడుగు పడటంతో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది.పిడుగు పడటంతో ఇంట్లో వారు హుటాహుటిన బయటికి పరిగెత్తడంతో ప్రాణ నష్టం ఏమీ జరగలేదు.ఇంట్లో ఉన్న విలువైన వస్తువులు,సామాన్లు నగదు పూర్తిగా కాలిపోయిందని కుటుంబం సభ్యులు ఆవేదన చెందుతున్నారు.ప్రభుత్వమే తమను ఆదుకోవాలని అధికారులను వేడుకుంటున్నాను.



# పోషణ అభియాన్ లో భాగంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ.

చేయించిన సూపర్వైజర్ వసుమతి.శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 8: మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని చిన్న గొట్టిముక్ల గ్రామంలోని కొత్త కాలనీలో అంగన్వాడి కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే చేతి పరిశుభ్రత పై ప్రతిజ్ఞ సూపర్వైజర్ వసుమతి, మరియు రజిత కలిసి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ వసుమతి మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యంగా ఉండాలి అంటే చేతులను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని పిల్లలకు మరియు అంగన్వాడి టీచర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రజిత మరియు పిల్లల తల్లులు పాల్గొన్నారు.






# ప్రభుత్వ జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్ గద్వాల ఎన్ఎస్ఎస్ - యూనిట్1..2 ఆధ్వర్యంలో...

ఉచిత మెడికల్ క్యాంప్... -జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8( ప్రజా గొంతుక) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కో–ఎడ్యుకేషన్ గద్వాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 1 %ఒ% 2 ఆధ్వర్యంలో కొత్తపల్లి గుంటిపల్లి గ్రామాలలో ఉచితంగా మెడి కల్ క్యాంపు నిర్వహించారు.ఈ మెడికల్ క్యాంపులో భాగంగా పిల్లలు ఎత్తుకు తగ్గ బరువు కి సంబంధించి ఉన్నారా లేదా చెక్ చేయడంగ్రామప్రజల కుబిపి,షుగ ర్,బ్లడ్ గ్రూప్,రక్త పరీక్షలు చేసి ఫలితాలు వెంటనే చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్ గద్వాల ఎమ్మెల్టీ,ఎంపీహెచ్ డబ్ల్యు విద్యార్థిని,విద్యార్థులు శిరీష ఎమ్మెల్టీ అధ్యాపకురాలు ఎన్ఎస్ఎస్ యూనిట్ 1%ఒ%2 వాలంటీర్లు బోరవెల్లి పవన్ కుమార్, వీరేశం ప్రోగ్రాం ఆఫీసర్లు పంచాయతీ సెక్రటరీ పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ షేక్ షాకీర్: హాలియా: అక్టోబర్:08

హాలియా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేసిన స్థానిక నాయకులు,కుకడాల ఆంజనేయులు,గడ్డం రమణయ్య, ముజ్జా శివరామయ్య,తదితరులు పాల్గొన్నారు

# గుమ్మడిదలలో హెవీ డ్రైవర్

## యూనియన్ సభ్యులతో సిజిఆర్ సమావేశం



ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 08 సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీలోని సిజిఆర్ కార్యాలయంలో గుమ్మడిదల మండల హెవీ డ్రైవర్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి యూనియన్ సమస్యలను వివరించారు ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ హెవీ డ్రైవర్ యూనియన్ సభ్యుల సమస్యలను త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాను సభ్యులందరికీ ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించేందుకు సిజిఆర్ ట్రస్ట్ తరపున సహాయం అందిస్తాను అని తెలిపారు ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు బక్క సత్యనారాయణ ఉపాధ్యక్షులు పి యాదగిరి సెక్రటరీ శంకర్ యాదవ్ కోశాధికారి నీరుడి ప్రవీణ్ కుమార్ కమిటీ సభ్యులు మల్లేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి కె.టి దొడ్డి నాయకులు...

– జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8 (ప్రజా గొంతుక ): గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కె.టి దొడ్డి మండల కేంద్రము చెందిన నాయ కులు వీరేష్ , సురేష్ , జయన్న , వీరేష్, మారెప్ప , నరేష్ , నవీన్ లు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, నాయకులు , యుగంధర్ గౌడ్, కొండయ్య , జంగిలప్ప నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వెంకటాపురం నూతన ఎంపీడీవో గా బాధ్యతలు

# స్వీకరించిన పొదిలి శ్రీనివాస్

వెంకటాపురం అక్టోబర్ (8) ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా, వెంకటాపురం మండల ప్రజా అభివృద్ధి అధికారిగా (ఎంపీడీవో) పొదిలి శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్ అనారోగ్య కారణంగా సెలవుపై వెళ్లడంతో ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగపేట మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న పొదిలి శ్రీనివాస్ ను వెంకటాపురం ఎంపీడీవోగా నియమించారు. బుధవారం ఆయన అధికారికంగా కొత్త బాధ్యతలు చేపట్టారు. అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.





# ఓటు దొంగ గద్దెదొంగకార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి:దేవదాయ, ధర్మాదాయ మరియు పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఓటు దొంగ గద్దె దొంగ కార్యక్రమం భాగంగా, వరంగల్ తూర్పు నియోజకవర్గం 23వ డివిజన్ కొత్తవాడలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని డివిజన్ ప్రెసిడెంట్ దామెర రాజ్ కమల్ ఆధ్వర్యంలో నిర్వహించగా, టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ కేంద్రంలో ఓటు దొంగతనంతో అధికారం దక్కించుకుంది. రాహుల్ గాంధీ దేశ ప్రజలకు ఈ మోసాన్ని ఆధారాలతో నిరూపించారు. ఇప్పుడు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల మద్దతు సేకరిస్తున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గొండా శ్రీనివాస్, కొక్కుల సతీష్, యెలుగం సత్యనారాయణ, కలకోటి భాస్కరాచారి, బొల్లు సతీష్, ఎస్.కె. హైదర్, మామిడాల నరేష్, ఈగ శ్రీధర్, ఎం.డి. అదాం తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు...

# అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి

## పొన్నం ప్రభాకర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

చౌటుప్పల్ పట్టణంలో ఎమ్మార్పియస్ ఆధ్వర్యంలో పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ దహనం బోయ లింగస్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి చౌటుప్పల్ : (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ పట్టణం లో ఎమ్మార్పియస్ ఆధ్వర్యంలో సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక మీడియా సమావేశ కార్యక్రమంలో కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పొన్నం ప్రభాకర్ కు వ్యతిరేకంగా నిరసన తెలిపి దిష్టిబొమ్మ దహనం ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ మాట్లాడుతూ మాదిగ సామాజిక వర్గానికి చెందిన అడ్లూరి లక్ష్మణ్ ను అవమానించిన పొన్నం ప్రభాకర్ తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మాదిగలు అందరు ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు తీవ్రంగా ఉద్యమాన్ని మలచి ఆందోళనలు చెపట్టి పొన్నం ప్రభాకర్ కు మాదిగ ల ఉద్యమ రుచి చూపిస్తామని మంత్రి పదవి భర్తరాఫ్ చేసేదాకా పోరాటం చేస్తామని అన్నారు. సాటి దళిత సామాజిక వర్గానికి చెందిన మంత్రి పై పొన్నం అనుచిత వ్యాఖ్యలు చేస్తే పొన్నం ప్రభాకర్ పక్కనే కూర్చున్న దళిత వర్గానికి చెందిన మంత్రి వివేక్ పొన్నం వ్యాఖ్యలు ఖండించక పోవడం విడ్డూరమని దళిత మంత్రి గా మిమ్మల్ని చూసి దళితులు నివ్వేర పోతున్నారని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం లో దళిత జాతీ ఆత్మగౌరవ పథాకగా సాగుతున్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై ఈగ వాలిన దళిత జాతీ మాదిగలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.ఈ కార్యక్రమం ఎమ్మార్పియస్ సీనియర్ నాయకులు, తూర్పింటి యాదయ్య, ఎమ్మార్పీఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర్, మాదిగ జర్నలిస్టు ఫోరం మండల అధ్యక్షులు ఆరుట్ల లింగస్వామి, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చీమకండ్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర గౌతమ్, ఎర్ర అర్జున్, ఎర్ర విగ్నేష్ , బోయ కిరణ్ కుమార్ పాల్గొన్నారు



# ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో

## నిర్వహించేందుకు రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలి. “ఎంపీడీవో వీర రాజు”

(ప్రజాగొంతుగా.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:08:: దూల్మిట్ట న్యూస్::రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు, మరియు ఇట్టి ఎన్నికలను ప్రశాంతామైన వాతావరణంలో జరిగే విధంగా, మండలంలోని అన్ని గ్రామాల రాజకీయ ప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలని, దూల్మిట్ట మండల ఎంపీడీవో వీర రాజు అన్నారు. మండలంలోని గ్రామస్థాయి వివిధ రాజకీయ పార్టీ నాయకులకు, మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై అవగాహన మరియు నియమ నిబంధనల గూర్చి తెలియపరచడం కోసం బుధవారం సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వీర రాజు మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలు జెడ్పిటిసి ఎంపిటిసి జిపి ఎలక్షన్లు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఇట్టి విషయంపై అన్ని గ్రామాల రాజకీయ పార్టీల నాయకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రవీణ్ రెడ్డి, ఎస్.ఐ షేక్ మహబూబ్, జోనల్ ఆఫీసర్ ఆంజనేయులు, రమేష్, ఎంపీఓ మాధవ్ జాదవ్, రిటర్నింగ్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, మహేందర్ రెడ్డి, జగదీశ్వర్, అదేవిధంగా అన్ని గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులు, మరియు అన్ని గ్రామాల రాజకీయ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ నాగేంద్ర స్వామి దేవాలయంలో బహిరంగ

# వేలంపాట మంచి ఆదాయం సాధన

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి బుధవారం ఉదయం 11 గంటలకు వరంగల్ జిల్లా 41వ డివిజన్‌లోని శ్రీ నాగేశ్వర స్వామి దేవస్థానంలో బహిరంగ వేలంపాటలు నిర్వహించారు. తోట నర్సయ్య లింగం వంశపరంపర పర్యధర్మకర్త, చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సమక్షంలో, దేవదాయ ధర్మదాయ శాఖ వరంగల్ డివిజన్ పరిశీలకులు ధరణికోట అనిల్ కుమార్ పర్యవేక్షణలో, దేవస్థాన కార్యనిర్వాహణ అధికారి పి. ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ వేలంపాటలు జరిగాయి. కొబ్బరికాయలు మరియు పూజా సామాగ్రి అమ్ముకొనుటకు హక్కు రూ. 45,500/-కు వేల్పుల శ్రీనివాసులు కైవసం చేసుకున్నారు. గత సంవత్సరం కన్నా రూ. 3,000 ఎక్కువగా ఆదాయం నమోదైంది. సైకిల్, స్కూటర్, కార్ పార్కింగ్ హక్కు రూ. 25,500/-కు కలకోట్ల యాకూబ్ కైవసం చేసుకున్నారు. ఇది గత సంవత్సరం కన్నా రూ. 3,400 అధికం.లడ్డు, పులిహోర ప్రసాదం అమ్ముకొనుటకు హక్కు రూ. 29,500/-కు వై. శశికళ కైవసం చేసుకున్నారు. గత ఏడాదితో పోలిస్తే రూ. 2,000 ఎక్కువగా వచ్చింది.ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు ఈదుల లావణ్య బిక్షపతి, వడ్లకొండ జగన్నాథగౌడ్, శంకేసి అనిల్, వనం వేణు,విలాసాగరం సంధ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే అర్చకులు శ్రీ రామశర్మ మరియు దేవస్థాన సిబ్బంది సహకరించారు...



RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

గురువారం09అక్టోబర్2025

# కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ

## పథకాలే స్థానిక అభ్యర్థులను గెలిపిస్తాయి

కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి బండ ప్రభాకర్ప్రజాగొంతుక



ప్రతినిధి/జనగామ:కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలే వచ్చే స్థానిక ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి బండ ప్రభాకర్ అన్నారు.ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో నిరంకుశ,నియంతృత్వ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించిందన్నారు.అందుకు తెలంగాణ ప్రజానీకం గత ప్రభుత్వానికిగుణపాఠం చెప్పి ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ను ఎన్నుకున్నారన్నారు.కాంగ్రెస్ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సహాయంతో ఈ ప్రాంత అభివృద్ధిప్రధాత కొమ్మూరి ప్రతాపరెడ్డి సహకారంతోజనగామ నియోజకవర్గం అభివృద్ధి పథంలోదూసుకుపోతుంది.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాన ప్రజలందరూ కూడా కాంగ్రెస్పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఎలక్షన్ ఏదైనా కాంగ్రెస్ పార్టీకేఅనుకూలంగా ఉంటుందని బండ ప్రభాకర్ తెలిపారు.

# ఏపీకే పీఎం కిసాన్ లింకులు ఓపెన్ చేయొద్దు



సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ ఏపీకే , పిఎం కిసాన్ లింకులు ఓపెన్ చెయ్యొద్దని అపరిచిత వ్యక్తులు చరవాణి కి కాల్ చేసి ఓటిపిలు చెప్పమని బ్యాంకు లోన్లు ఉన్నాయని బ్యాంకు ఖాతాలు ఖాళీ అవుతున్నాయి కావున ఇలా రకరకాలుగా కాల్ చేసి అమాయక ప్రజలు బలి అవుతున్నారు కావున ఏమైనా లింకులు వస్తే ఏదైతే డిపార్ట్మెంట్ ఉంటదో ఆ డిపార్ట్మెంట్ అధికారులను సంప్రదించి సలహా తీసుకోవాలని జిల్లా ప్రజలందరికీ పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

# గోల్డ్ మెడల్ అందుకున్న గొల్లపెల్లి మండల రమ్య



జగిత్యాల జిల్లా అక్టోబర్ 8 ప్రజా గొంతుక న్యూస్ గొల్లపెల్లి మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన మిల్కరి రమ్య హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఇంటిగ్రెటెడ్ ఎం.ఏ చదివారు ఎం.ఏ గోల్డ్ మెడల్ తో పాటు ఆచార్య జీవి సుబ్రహ్మణ్యం మెమరియల్ గోల్డ్ మెడల్ దానితో పాటు ప్రతిష్టాత్మకమైన భారతీయ అలంకార శాస్త్రం సాహిత్య విమర్శలలో మొదటి స్థానం పొంది వారికి ఇచ్చే శ్రీ దార్ల అబ్బాయి మెమోరియల్ గోల్డ్ మెడల్ రావడం విశేషం వీటిని భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు చైర్మన్ డా.కృష్ణ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ జె.వి రావు చేతుల మీదుగా అందుకునారు. ఈ సందర్భంగా రమ్య మాట్లాడుతూ ఇంత గొప్ప అవార్డులు అందుకున్నందుకు చాల ఆనందంగా ఉంది అని తెలిపారు.




# అయ్యప్ప స్వామి పీఠం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే జారె

ప్రజా గొంతుక అక్టోబర్ 8 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి దమ్మపేట మండలం నాగుపల్లి గ్రామంలో గ్రామస్తులచే లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయ ప్రాంగణంలో నిర్మించబడిన హరిహరాత్మజ అయ్యప్ప స్వామి పీఠం ప్రారంభోత్సవ మహోత్సవంలో అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.గ్రామ ప్రజలు భక్తి భావంతో నిర్మించిన అయ్యప్ప స్వామి పీఠం ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు.ఈ పీఠం ద్వారా చక్కని ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.



# భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌పై దాడి ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. "దళిత సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాకీ చంద్రబాను"

మద్దూరు::(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:08:: భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పై దాడియత్నం ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని నంగునూరు మండల కేంద్రంలో దళిత సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాకీ చంద్ర భాను, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందల మనీష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు దేవర మల్లయ్యలు మంగళవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇది రాజ్యాంగం పై దాడిగా అభివర్ణిస్తున్నామని, గౌరవ సి.జే.ఐ బీఆర్ గవాయి రాజ్యాంగ విధులను, భావ ప్రకటన స్వేచ్ఛను అడ్డుకోవడమనేది వారిని వారి కుటుంబాన్ని సభ్యులను భయకంపితులను చేయడం కోసం జరిపిన దాడియత్నంగా భావిస్తున్నామన్నారూ. రాజ్యాంగ విలువలకు, హక్కులకు, ప్రజాస్వామ్యానికి పాతర వేస్తున్నారనీ, ఎస్సి,ఎస్టీ,బీసీ మైనార్టీల జీవించే హక్కులకు విఘాతం కలిగిస్తు ఇప్పుడు ఏకంగా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి మీద సుప్రీం కోర్ట్ లోనే దాడి చేశారని ఇది భారత రాజ్యాంగ మౌలిక లక్ష్యం అయిన ఆర్టికల్ 14 కి విరుద్ధమని, డాక్టర్ భీమ్ రావ్ రామ్ జీ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ హక్కులకు విఘాతం కలగకుండా ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. దళితులు,బహుజనులు,గిరిజనులు,ముస్లిమ్స్ పై దాడులు చేస్తూ, ఈ బావజాల ప్రతినిధి, నేడు సిజేఐ బిఆర్ గవాయి పై నేరుగా సుప్రీం కోర్ట్ లోనే దాడి చేసే సాహసం చేశారు. ముక్త ఖంఠంతో సీజెఐ బిఆర్ గవాయి పై దాడినీ ప్రజలు,ప్రజాస్వామిక వాదులు ఖండించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలియజేశారు.



# పరిశ్రమలకు వెళ్ళే రోడ్డును నిర్మించాలి...

మనోహరాబాద్ 8అక్టోబర్(ప్రజా గొంతుక) పరిశ్రమలకు వెళ్ళే రోడ్డును నిర్మించాలని మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కాళ్ళకల్ గ్రామస్తులు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కు వినతి పత్రాన్ని అందజేశారు.బుధవారం నాడు మనోహరాబాద్ కు విచ్చేసిన వారిని కాళ్ళకల్ గ్రామస్తులు కలసి రోడ్డు సమస్యను వివరించారు.గ్రామ ఊర చెరువు నుండి ముప్పిరెడ్డిపల్లి వైపు ఉన్న నాలుగు రోడ్ల చౌరస్తా వరకు గల రోడ్డు వాహనాలు,భారీ వర్షాల కారణంగా రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడి,రోడ్డు మొత్తం ధ్వంసం అయ్యిందని వారు వాపోయారు.గ్రామం నుండి వ్యవసాయ పొలాలకు,పారిశ్రామిక వాడలో ఉన్న పలు పరిశ్రమలకు వెళ్ళడానికి రైతులు,కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని వారు తెలిపారు.ముఖ్యంగా రాత్రి వేళలో విద్యుత్ లైట్లు లేకపోవడంతో వారు ఈ రోడ్డు ద్వారా గ్రామానికి రావడానికి నరకయాతన అనుభవించడమే కాకుండా అనేక ప్రమాదాలకు గురవుతున్నారని,అలాగే నాలుగు రోడ్ల చౌరస్తా నుండి కాళ్లకల్ ఉర చెరువు వరకు డ్రైనేజీ లేకపోవడంతో మురుగు నీరు అంతా రోడ్డుపై రావడంతో నడవలేకపోతున్నాట్లు వారు తెలిపారు.తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టి విద్యుత్ దీపాలతో పాటు డ్రైనేజ్ నిర్మాణం చేపట్టాలని వారు హన్మంతరావును కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిట్కుల మహిపాల్ రెడ్డి,కాళ్ళకల్ గ్రామస్తులు,కాంగ్రెస్ నాయకులు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు మృతి

పలువురు నివాళులు.... ప్రజా గొంతుక న్యూస్ బోనకల్/ ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్మండల పరిధిలోని రామాపురం



గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు గుడిపూడి వెంకటేశ్వరరావు తండ్రి గుడిపూడి నాగేశ్వరరావు మంగళవారం రాత్రి పదిన్నర గంటల సమయంలో తుది శ్వాస విడిచారు గత కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతూన్న నాగేశ్వరరావు మంగళవారం పదిన్నర గంటల సమయంలో తీవ్ర అస్వస్థతకు గురై శ్వాస తీసుకోలేకపోవడంతో మృతి చెందడం జరిగిందని కుటుంబీకులు తెలిపారు నాగేశ్వరరావు మృతదేహానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు దొండపాటి నాగేశ్వరరావు ఎర్రజెండా కప్పి ప్రగడ సంతాపం వ్యక్తం చేశారు నివాళులర్పించిన వారిలో సిపిఎం రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మధుర డివిజన్ మహిళ కార్యదర్శి జొన్నలగడ్డ సునీత రఘునాధపాలెం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు ఆ పార్టీ మండల కార్యదర్శి కీలారు సురేష్ సీనియర్ నాయకులు ఉమ్మినేని కోటయ్య మహిళా ఐద్వా నాయకురాలు మాదినేని లక్ష్మి,మాజీ జెడ్పిటిసి సభ్యులు కొమ్ము శ్రీనివాసరావు కెవిపిఎస్ మండల అధ్యక్షులు గార్లపాటి రమేష్, మాజీ సర్పంచులు కొండ నాగేశ్వరరావు, ఎడ్లపల్లి రామారావు, కొమ్మినేని బాబు తొండపు వేణు కాంగ్రెస్ నాయకులు జవ్వాజి సురేష్ నల్లమోతు సత్యనారాయణ తాత మురళి ఆయా గ్రామాల పెద్ద ఎత్తున వివిధ పార్టీల శ్రేణులు కార్యకర్తలు తదితరులు నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు.

# నేషనల్ బెస్ట్ టీచర్ అవార్డ్

## అందుకున్న డా. బయ్యారపు సురేందర్ వర్మ






ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రఖ్యాత సంస్థ అయిన ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్(ఏఐసిఎఫ్) వారు అందించే ప్రతిష్టాత్మకమైన నేషనల్ బెస్ట్ టీచర్ అవార్డు-2025 కు యూకే బీ.ఈడీ కళాశాల గోధుమ కుంట గ్రామం. కీసర మండలం నందు ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న బయ్యారపు సురేందర్ వర్మను వరించిందిఈ అవార్డు అందుకోవటం పట్ల కళాశాల యాజమాన్యం డైరెక్టర్ ఉదయ్ కుమార్ కరస్పాండెంట్ డాక్టర్ విద్య స్రవంతి ఉపాధ్యాయులు అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేశారు డాక్టర్ బయ్యారపు సురేందర్ వర్మ 2007 సంవత్సరం నుండి లెక్చరర్ గా పనిచేస్తూ 2015 లో ప్రిన్సిపల్ గా పదోన్నతి పొంది విద్యా విధానంలో తన వంతు పాత్ర పోషిస్తూ వందలాదిమంది ఛాత్రోపాధ్యాయులను ఈ సమాజానికి అందిస్తూ భావి భారత పౌరులను తీర్చిదిద్దుటలో అలుపెరగని కృషి చేసినందుకు గాను నేషనల్ బెస్ట్ టీచర్ అవార్డ్ కు ఎంపిక కావడం జరిగింది డాక్టర్ బయ్యారపు సురేంద్ర వర్మ ఉస్మానియా యూనివర్సిటీలో ఎడ్యుకేషన్ లో డాక్టరేట్ పొంది నేషనల్, ఇంటర్నేషనల్, సెమినార్స్ లో పాల్గొని గణిత బోధన పద్ధతి లు పుస్తకాలను రచించి బోధన వృత్తి ద్వారా సమాజ శ్రేయస్సు పట్ల తన కృషిని గుర్తించి ఏఐసిఎఫ్ వారు ఈ అవార్డును ప్రధానం చేయడం జరిగింది ఈ సందర్భంగా విద్యావంతులు మేధావులు రీసెర్చ్ స్కాలర్స్ ఏఐసిఎఫ్ ఫౌండర్ విజయ రాజు గద్దపాటి ని అభినందించడం జరిగింది ఈ అభినందన సభలో తన మిత్రులు పూర్వ విద్యార్థులు కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీకార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి. గదరాజు చందు, డాక్టర్ ఎన్ పి. వీరస్వామి, శనిగరపు బాలకృష్ణ, అభిజిత్, సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి లాలూ ప్రసాద్, బోరెల్లి సురేష్ కూరెళ్ళ మహేష్ బాబు, సైదులు మొదలగు వారు పాల్గొన్నారు.




# బీజేపీ ఆర్ఎస్ఎస్ మతోన్మాదుల దిష్టిబొమ్మ దహనం

- సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై దాడి రాజ్యాంగం ప్రజాస్వామ్యంపై దాడి అని దళిత హక్కుల పోరాట సమితి ఖండన ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి:వరంగల్ అండర్ బ్రిడ్జ్ జీపుల అడ్డ వద్ద తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘీ ఎలేందర్, జిల్లా అధ్యక్షులు జన్ను రవి పాల్గొని మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్‌పై ఆర్ఎస్ఎస్ ముసుగులో ఉన్న న్యాయవాది రాకేష్ కిషోర్ బూటు విసరడం ద్వారా చేసిన భౌతిక దాడి కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు. ఇది రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, స్వతంత్ర న్యాయ వ్యవస్థపై నేరుగా జరిగిన దాడి" అని పేర్కొన్నారు.జస్టిస్ గవాయ్ ఎల్లప్పుడూ రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టే తీర్పులు ఇచ్చారు. ఆయనపై దాడి చేయడం దళిత సమాజ ప్రతినిధులను భయపెట్టే ప్రయత్నం. దాడి చేసిన న్యాయవాది రాకేష్ కిషోర్‌పై రాజద్రోహం కేసు నమోదు చేసి, బార్ కౌన్సిల్ సభ్యత్వం నుండి తొలగించాలి, అని డిమాండ్ చేశారు.అలాగే, ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఈ ఘటనకు పూర్తి బాధ్యత వహించాలన్నారు."ఆర్ఎస్ఎస్ వ్యాప్తి చేస్తున్న విష సంస్కృతి దేశ ప్రజల మధ్య విద్వేషాలను పెంచుతోంది. ఈ దాడి ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే కుట్రలో భాగం. ప్రజలంతా ఈ దాడిని తీవ్రంగా ఖండించాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి జాన్ పాల్, గుండె బద్రి, దామర కృష్ణ, మస్క సుధీర్, యాదగిరి, దస్రు నాయక్, సువర్ణ, తాళ్లపల్లి రహలా, తాటికొండ స్వాతి, తంగళ్ళపల్లి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు....



# కబడ్డీ పోటీలో మొదటి స్థానంలో నిలిచినా గొల్లపల్లి విద్యార్థులు

జగిత్యాల జిల్లా అక్టోబర్ 8 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రానికి చెందిన విద్యార్థులు జగిత్యాల కేంద్రంలోని వివేకానంద మినీ క్రీడా మైదానంలో నిర్వహించిన అండర్ 17 జిల్లా లెవెల్ కబడ్డీ పోటీలో ప్రథమ బహుమతి గెలుచుకొని ప్రేక్షకుల అభిమానుల హృదయాలను గెలుచరు. గొల్లపెల్లి మండల విద్యార్థులు మొదటి స్థానంలో కబడ్డీ ఆటలో నిలబడ్డ విద్యార్థులను హెచ్ఎంలు,మండల శాఖ విద్యాధికారి రాజన్న, విద్యార్థులను పి.టి ఉపాధ్యాయులు అభినందించినారు.ఈ పోటీలలో ప్రేక్షకులు కబడ్డీ అభిమానులు తల్లిదండ్రులు కబడ్డీ పోటీ కోచులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## జిల్లా వ్యాప్తంగా జాతీయ ఆరోగ్య అవగాహన కార్యక్రమాలుడీఎంహెచ్ఓడా.వాణిశ్రీ

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చేపట్టవలసిన కార్యాచరణపై జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నేషనల్ టోబాకో కంట్రోల్ ప్రోగ్రాం కింద అక్టోబర్ 9 నుండి డిసెంబర్ 8 వరకు (60 రోజులు) ప్రజల్లో పొగాకు వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కాలంలో టోబాకో ఫ్రీ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్, పొగాకు రహిత గ్రామాలను గుర్తించి డిక్లేర్ చేయాలని, అందుకు ముందు క్యాంపెయిన్ రూపంలో చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రేపు (అక్టోబర్ 9) ర్యాలీ నిర్వహించాలని ఆదేశించారు.అదే విధంగా జాతీయ అంధత్వం మరియు దృష్టిలోపం నియంత్రణ కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 9న అన్ని ఆరోగ్య ఉపకేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అలాగే అక్టోబర్ 10న జరిగే ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీలు, చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం పెంపొందించి, పొగాకు వినియోగాన్ని తగ్గించి, దాని వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు మరియు అంధత్వాన్ని నివారించడమే లక్ష్యం అని అన్నారు.ఈ సమావేశంలో ప్రోగ్రామ్ అధికారులు డా. ఆర్. రాజమౌళి, డా. బి. శ్రీరాములు, డా. కె.వి. సుధాకర్ రెడ్డి, డా. బి. కిరణ్ కుమార్, ఎన్‌సీడీ జిల్లా కోఆర్డినేటర్ టి. రాజేశం పాల్గొన్నారు.

## మణుగూరులో కొత్త మద్యం షాపుల లాటరీ ప్రక్రియ... అక్టోబర్ 18 వరకు

దరఖాస్తులు స్వీకరణఎక్సైజ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఆర్ రాజిరెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు ప్రజా గొంతుక అక్టోబర్ 8 :-సంవత్సరాల కాలపరిమితికి లాటరీ ద్వారా మద్యం షాపుల (డబల్ యు ఐ ఎన్ ఈ ఎస్ హెచ్ ఓ పి ఎస్) లైసెన్సుల జారీకి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమీషనర్ హరికిరణ్ %శ్రీ% నోటిఫికేషన్ జారీ చేసారు. మణుగూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 15 మద్యం షాపుల ఏర్పాటు ధరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి. మణుగూరు మండలంలో బందారు గూడెం-6 (ఎస్టీ-ఏజెన్సీ) గుట్టమల్లారం-2 (ఎస్టీ-ఏజెన్సీ) అశ్వాపురం మండలంలో



అశ్వాపురం/గొల్లగూడెం-2 (ఎస్టీ-ఏజెన్సీ), మొండికుంట- 1 (గౌడ్)(మాత్రమే వేయాలి ఇతరులకు లేదు) పినపాక మండలంలో ఏడుళ్ల బయ్యారం-2 (ఎస్టీ-ఏజెన్సీ), జానంపేట-1 (ఎస్టీ-ఏజెన్సీ) మరియు కరకగూడెం మండలంలో కరకగూడెం-1 (ఎస్టీ-ఏజెన్సీ) షాపుల ఏర్పాటుకు గెజిట్ జారీ చేయబడినది. ఆసక్తి కలవారు ధరఖాస్తుతో పాటు 3 లక్షల రూపాయల డిడి లేదా చలానా, 3 కలర్ పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, స్వీయ ధృవీకరణ గల ఆధార్ కార్డ్ లేదా పాన్ కార్డ్ లను విధిగా జతపరచవలెను. ల పేరు తీయవలెను. ఇట్టి మద్యం షాపులకు అక్టోబర్ 18 వ తేది సాయంత్రం 5 గంటల వరకు ధరఖాస్తులు స్వీకరించబడును. ఇట్టి ధరఖాస్తులు 1.జిల్లా ఎక్సైజ్ అధికారి కార్యాలయం, బాబు క్యాంప్, కొత్తగూడెం. మరియు 2. ఎక్సైజ్ కమీషనర్ వారి కార్యాలయం, ఆబ్కారీ భవన్, నాంపల్లి, హైదరాబాద్ నందు స్వీకరించబడును. నూతన మద్యం షాపుల కేటాయింపు ప్రక్రియ అక్టోబర్ 23 న ఉదయం 11 గంటల నుండి కొత్తగూడెం క్లబ్, కొత్తగూడెం నందు జిల్లా కలెక్టర్ సమక్షంలో దరఖాస్తుల డ్రా తీయబడుతుంది. ధరఖాస్తు కు సంబందించి ఏదేని సందేహాలుంటే 8712658855ను సంప్రదించవచ్చు.

(ఆర్. రాజిరెడ్డి)

## కుక్కల దాడిలో12 గొర్రె పిల్లలు మృతి ....


ప్రజా గొంతుక తరిగొప్పుల మండలం అక్టోబర్ 8 కుక్కల దాడిలో 12 గొర్రె పిల్లలు మృత్యువాత పడిన సంఘటన బుధవారం మండలంలోని జాల్బాయ్ తండాలో చోటు




చేసుకుంది స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సభావాట్ భీమా బుధవారం ఉదయం తన ఇంటి ముందర గొర్రెల పాకలో గొర్రె పిల్లలను వదిలి మిగతా తల్లి గొర్రెలను అడవికి మేతకు తోలుకెళ్లాడు సాయంత్రం తిరిగి ఇంటికి చేరుకోగా పాకలో ఉన్న 12 గొర్రె పిల్లలు కుక్కల దాడిలో గాయపడి మృతి చెందినట్లు గుర్తించి బోరున విలపించాడు గొర్రెల పెంపకమే జీవనాధారంగా బ్రతికే భీమా కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని బోరున విలపించాడు

## తుక్కుగూడలో మహిళ అదృశ్యంపోలీసులుదర్యాప్తు

(ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 08:) రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం: 08.10.2025 %-% తుక్కుగూడలో ఒక మహిళ అదృశ్యం ఘటనతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.గజ్జల శ్రీకాంత్ రెడ్డి (42,వ్యాపారి) ఫిర్యాదు ప్రకారం, అతని భార్య గజ్జల సంధ్య రాణి (32) 01.10.2025న యెల్లారెడ్డిగూడలోని కుటుంబ ఫంక్షన్ కు వెళ్ళారు. 03.10.2025న ఆమె ఫోన్ చేసి ఇంటికి వస్తున్నట్లు తెలియజేశారు.అయితే, 07.10.2025 సాయంత్రం 5:00 గంటలకు తుక్కుగూడ నుంచి ఫోన్ చేసి, ఇంటికి రాకుండా ఉంటానని చెప్పి కాల్ కట్ చేశారు.ఫిర్యాదు దారుడు ఆమెను పక్కన ఉన్న ప్రాంతాలు, బంధువుల దగ్గర వెతకడం విఫలమైంది. మిస్సింగ్ మహిళను గుర్తించడానికి పోలీసులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.మహిళ వివరాలు:ముఖం:రౌండ్,రంగు: తెల్లటి,ఎత్తు: 5’5”,తెలుగు,హిందీ, ఇంగ్లీష్ మాట్లాడగలదు.ఫోన్ నంబర్: 9154037658



## బిజెపి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ప్రముఖులు దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు,

– కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణమూర్తి చారి. ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ రామచంద్రపురం అక్టోబర్ 8, దసరా పండుగ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి చారి నాంపల్లి బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావు ని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజి రెడ్డి ని, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ని, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ని, బిజెపి సీనియర్ నాయకురాలు మేడోజు ఉమా ను మర్యాద పూర్వకంగా కలిసి పండగ శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సునంద కృష్ణమూర్తి, రాజేందర్ చారి తదితరులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ

### ఇన్‌ఛార్జ్ సెక్రటరీగా సరిత బాధ్యతల స్వీకారం

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థలో కార్యదర్శిగా (సెక్రటరీ) విధులు నిర్వహిస్తున్న సరితను, పబ్లిక్ లైబ్రరీ డైరెక్టర్ హైదరాబాద్ వారు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ ఇన్‌ఛార్జ్ సెక్రటరీగా నియమించారు. బుధవారం ఉదయం ఆమె పెద్దపల్లి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సిబ్బందితో సమావేశమై కార్యాచరణ, పుస్తక సంరక్షణ, పాఠకులకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా సూచనలు చేశారు. ప్రజల్లో పఠన అలవాటు పెంపొందించేందుకు గ్రంథాలయాల పాత్ర కీలకమని ఆమె పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా గ్రంథాలయాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని శ్రీమతి సరిత తెలిపారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సిబ్బంది, సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

## అప్పులు, మద్యం వ్యసనంతో యువకుడిగడ్డిమందుతాగిఆత్మహత్య

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన గోపగోని అజయ్‌కుమార్ గౌడ్ (26) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన గ్రామంలో విషాదాన్ని నెలకొల్పింది. శ్రీరాంపూర్ ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం, అజయ్‌కుమార్ గత కొంతకాలంగా హైదరాబాద్‌లో పని చేస్తూ మద్యం వ్యసనానికి గురయ్యాడు. అనంతరం స్వగ్రామానికి వచ్చి వ్యవసాయం చేస్తూ తండ్రి గోపగోని సదయ్య వద్ద నుంచి అప్పులు చేయించి వచ్చిన డబ్బును మద్యం తాగడానికి ఖర్చు చేశాడు. దీంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయి సుమారు ఐదు లక్షల వరకు అప్పులు చేశారు. ఈ ఆర్థిక ఒత్తిడితో మానసిక ఆవేదనకు గురైన అజయ్ ఈనెల 4న మధ్యాహ్నం 1 గంట సమయంలో గ్రామ పరిసరాల్లోని పొలం వద్ద గడ్డి మందు తాగి అపస్మారక స్థితిలో పడ్డాడు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు వెంటనే సుల్తానాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించగా, అక్కడి వైద్యులు మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ సాయి క్రిష్ణ హాస్పిటల్‌కు రిఫర్ చేశారు. అయితే చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి అజయ్ మరణించాడు. ఈ ఘటనపై తండ్రి గోపగాని సదయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.



## ఎంపీ వద్దిరాజు రాష్ట్రంలో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టం చేశారు

ప్రజాగొంతుక/ హైదరాబాద్ /అక్టోబర్/ 8 గ్రామ రాజకీయాలను శాసించే స్థానిక సంస్థల ఎన్నికలు చాలా ముఖ్యమైనవని ఇవి నాయకులకు ఆక్సిజన్ వంటివని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు.ఎన్నికలు ఎప్పుడు జరిగినా,ఏ రూపంలో వచ్చినా కూడా బీఆర్ఎస్ సిద్ధమేనని, విజయఢంకా మోగించడం తథ్యమన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఖమ్మంలో బుధవారం సప్తపది ఫంక్షన్ హాలులో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,22 నెలల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడి రాష్ట్రం 10 ఏండ్లు వెనక్కి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వచ్చాక,మన నాయకులు కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యాక గొప్పగా చక్కదిద్దుతారన్నారు. కాంగ్రెస్ నాయకులు అలవికాని 432 హామీలిచ్చి,వాటిని అమలు చేయకుండా,ప్రతిపక్ష నాయకులు,పాత్రికేయులపై అక్రమంగా కేసులు పెడుతూ “డైవర్షన్ పాలిటిక్స్”కు పాల్పడుతున్నారని ఎంపీ రవిచంద్ర తూర్పారబట్టారు.ప్రజలు ఛీత్కరించుకుంటుండడంతో దిక్కుతోచని పాలకులు తమలో తాము గొడవలు పెట్టుకుంటూ మరింత పల్చనవుతున్నారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.అధికార పక్షం నాయకుల ప్రోద్బలంతో కేసులు బనాయిస్తున్నా భయపడవద్దని,ఖమ్మం జిల్లా పోరాటాల ఖిల్లా అని,మన నాయకులు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులపై కూడా కేసులు పెట్టడం జరిగిందన్నారు.సీనియర్ జర్నలిస్టు సాంబశివరావుపై కేసు పెడితే పాత్రికేయులందరూ ఐకమత్యాన్ని చాటి చెప్పి ఆయనకు బాసటగా నిలిచారని ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు.అదే సంఘటిత శక్తిని మనమందరం కూడా ప్రదర్శిస్తూ సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.ఇటీవల అధికార పార్టీ నుంచి రాష్ట్రమంతటా కూడా బీఆర్ఎస్ లోకి బాగా వలసలు పెరిగిపోయాయని,ఒక నెల రోజులు మనమందరం కష్టపడితే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయఢంకా మోగించడం ఖాయమన్నారు.పంచాయతీ ఎన్నికలలో పట్టణాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు,ఆ తర్వాత జరిగే మునిసిపల్ ఎన్నికలలో గ్రామాల నాయకులు పరస్పర సహకారం,సమన్వయంతో పని చేయడం ద్వారా ఘన విజయాలు నమోదు చేద్దామని ఎంపీ రవిచంద్ర చెప్పారు.తద్వారా ఖమ్మం జిల్లా రాజకీయ చిత్రపటాన్ని మార్చేయడంతో పాటు రాష్ట్రంలో పెనుమార్పునకు బాటవేద్దామని,2028 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఘన విజయం చేకూర్చి కేసీఆర్ ను తిరిగి ముఖ్యమంత్రిని చేద్దామని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి,బానోతు చంద్రావతి,జేడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్,పార్టీ నాయకులు ఉప్పల వెంకటరమణ బమ్మెర రాంమూర్తి పగడాల నాగరాజు,తిరుమలరావు,బెల్లం వేణుగోపాల్ బానోతు మంజుల కట్టా అజయ్ కుమార్, గిరిబాబు,కట్టా కృష్ణార్జునరావు తదితరులు ప్రసంగించారు సందర్భంగా జై తెలంగాణ జైజై తెలంగాణ వర్ధిల్లాలి వర్ధిల్లాలి బీఆర్ఎస్ వర్ధిల్లాలి జిందాబాద్ జిందాబాద్ కేసీఆర్ అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.




## నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాట్లు...రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని

– మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ సజావుగా జారీ చేయాలి ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ, డి.సి.పి కరుణాకర్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ అక్టోబర్ 9న ఉదయం 10.30 గంటల వరకు విడుదల చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు ఎంపీటీసీ జడ్పిటిసి పరిధిలోని ఓటరు జాబితా వివరాలను ప్రచురించాలని అన్నారు . అక్టోబర్ 9 నుంచి అక్టోబర్ 11 వరకు ప్రతిరోజు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని అన్నారు.ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు వద్ద నామినేషన్ దాఖలు చేసేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద పూర్తి స్థాయి బందోబస్తు కల్పించాలని అన్నారు. నామినేషన్ల పరిశీలన అక్టోబర్ 12 న సాయంత్రం 5 గంటల వరకు పూర్తి చేసి చెల్లుబాటైనా నామినేటెడ్ అభ్యర్థుల జాబితాను ప్రకటించాలని అన్నారు.అభ్యర్థుల జాబితా పై అప్పిళ్ళ కోసం అక్టోబర్ 13 సాయంత్రం 5 గంటల వరకు గడువు ఉంటుందని, అక్టోబర్ 14 నాడు ఆపిళ్ళ పరిష్కరించాలని, నామినేషన్ల ఉపసంహరణకు అక్టోబర్ 15 మధ్యాహ్నం మూడు గంటల వరకు గడువు ఉంటుందని, అదే రోజు పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రచురణ చేయాలని అన్నారు .నామినేషన్ల స్వీకరణ, పరిశీలన,అప్పిళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవసరమైన మార్గదర్శకాల జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మొదటి విడతలో పెద్దపల్లి జిల్లాలో 68 ఎంపిటిసి, 7 జడ్పిటిసి స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. రిటర్నింగ్ అధికారులకు, ఇతర సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి పంపిణీ పూర్తయిందని, నామినేషన్ కేంద్రాల వద్ద అవసరమైన భద్రత కల్పించామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహించేందుకు పటిష్ట చర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ నరేందర్, డిపిఓ వీర బుచ్చయ్య, ఆర్డీవోలు గంగయ్య ,సురేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

గురువారం09అక్టోబర్2025




# ఆన్ లైన్ గేమింగ్ మోసగాళ్లను అరెస్ట్ చేసిన సైబరాబాద్ పోలీసులు

శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 08 (ప్రజాగొంతుక) : నకిలీ గేమింగ్ ప్లాట్ ఫారమ్‌ల ద్వారా మోసాలకు పాల్పడిన ఐదుగురు ఆన్ లైన్ గేమింగ్ మోసగాళ్లను సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను సైబర్ క్రైమ్స్ డీసీపీ సాయిశ్రీ, ఎస్ ఓటీ డీసీ శోభన్ కుమార్ తో కలిసి వెల్లడించారు. సత్యనారాయణ వర్మ అనే వ్యక్తి రాయచూర్ వేదికగా బెట్టింగ్ యాప్స్ నిర్వహిస్తున్నాడు. ఇందుకుగాను డొప్పలపూడి నవీన్ కుమార్, సందీప్ కుమార్, పృథ్వి రామరాజు, పవన్ వెంకట నాగ భరద్వాజ్, రామాంజనేయులు అనే వ్యక్తులను ఉద్యోగులుగా పెట్టుకుని బెట్టింగ్ యాప్స్ నిర్వహిస్తున్నాడన్న నమ్మదగిన సమాచారంతో ఎస్ ఓటీ పోలీసులు, సైబర్ క్రైమ్ పోలీసుల జాయింట్ ఆపరేషన్ నిర్వహించి అరెస్ట్ చేశారు. వీరు సుపాగో వెబ్ సైట్‌లో హోస్ట్ చేయబడిన గేమింగ్ పోర్టల్ డోడ్జ్ బుక్777 ద్వారా బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. ఈ గ్యాంగ్ నకిలీ గేమింగ్ ప్లాట్ ఫారమ్ ల ద్వారా అమాయక బాధితులను మోసగించి, అవాస్తవ లాభాలను చూపించి పెద్ద మొత్తంలో డబ్బును వసూలు చేసిందని తెలిపారు. నిందితులు టెలిగ్రామ్, వాట్సాప్ గ్రూపుల ద్వారా కార్యకలాపాలు నిర్వహించినట్లు గుర్తించామన్నారు. మోసపూరిత లావాదేవీల కోసం వీరు అడ్డా కూలీలు, ఇతరుల నుండి ఆధార్ కార్డులు, ఇతర ప్రభుత్వ పత్రాలను స్వీకరించి 120కి పైగా బ్యాంకు ఖాతాలను ఉపయోగించారని గుర్తించామన్నారు. కేవలం 7 అకౌంట్లలోనే రూ.కోటికి పైగా నగదు ఉన్నట్లు గుర్తించారు. మొత్తం లావాదేవీలు ఇంకా గుర్తించాల్సి ఉందని సైబరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీ సాయిశ్రీ తెలిపారు. ఇప్పటి వరకు ఈ ఖాతాలలో ఉన్న దాదాపు రూ14,00,000లను సీజ్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుల నుండి 2ల్యాప్ టాప్‌లు, 30 మొబైల్స్, 32 చెక్ బుక్స్, 23 ఏటీఎం కార్డులు, 48 సిమ్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు. పౌరులు తమ ఓటీపీలు, పిన్ నెంబర్లు లేదా బ్యాంక్ వివరాలను ఎవరికీ షేర్ చేయవద్దని, ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ లకు దూరంగా ఉండాలని సూచించారు. నిందితులపై సైబరాబాద్ లోని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నం. 2473/2025, 2(37), 318(4), 336(3), 338, 340(2) రెడ్ విత్ 3(5) బీఎన్ఎస్, ఐటీ చట్టం, 2000-2008 లోని సెక్షన్ 66-సి, 66-డి కింద కేసులు నమోదు చేశామని తెలిపారు.

# నిరుపేదలను ఆదుకుంటున్న రామన్న..

## కష్టాల్లో అండగా నిలుస్తున్న రామన్న...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామానికి చెందిన , ఇటీవల దసరా పండగ రోజు జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన డిప్లమా విద్యార్థి కందుల అర్జున్ కుటుంబాన్ని సామాజికవేత్త, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతుల రాములు యాదవ్ పరమర్శించి నేనున్నానని మనోధైర్యాన్ని నింపి అండగా ఉంటానని హామీ ఇచ్చి,5000 రూపాయలు ఆర్థిక సహాయంగా అందించారు. ఈ సందర్భంగా వారి తండ్రి కందుల గోపి , వీరి వెంట మామిడి ఐలయ్య, దత్రపులాజర్, గడ్డం అచ్చయ్య, కుమ్మరి సత్యనారాయణ, బుడిగ రామచంద్రం, కోక్కల కొండ లింగయ్య, నర్సింగా ఎల్లేష్, కో క్కలకొండ బాబు, నీల పాపయ్య, శ్రీపతి అనిల్ కుమార్, ఇతరులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వడ్లు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ చైర్మన్..

## ఐకెపి సెంటర్ ను ప్రారంభించిన చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాల శ్వేతా వెంకన్న



ప్రజా గొంతుక/చేర్యాల సిద్దిపేట జిల్లా, చేర్యాల మండలం, ముస్త్యాల గ్రామంలో ఐకెపి సెంటర్ ను చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి వడ్లు అమ్మకూడదని, కొనుగోలు కేంద్రాల్లోనే వడ్లను విక్రయించి మద్దతు ధరను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు భాను, రైతులు, గ్రామస్తులు ,తదితరులు పాల్గొన్నారు.

# సుబ్బారెడ్డిని కలిసిన బొడ్డు ప్రవీణ్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా బచ్చన్నపేట వైయస్సార్ సిపి పిరాజ్యసభ సభ్యులు తిరుమల తిరుపతి మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి నివాసంలో వైయస్సార్ అభిమాని బొడ్డు ప్రవీణ్ కలిసి తెలంగాణలో పార్టీ గురించి చర్చించామని అన్నారు అనంతరం వారు మాట్లాడుతూ,తెలంగాణలోని స్థానిక సంస్థల ఎలక్షన్లు జరిగే అంశాన్ని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు, వైయస్సార్ అభిమానులు తెలంగాణలో లక్షలమంది ఉన్నారని వారిని జగనన్న గుర్తించి రాబోయే రోజుల్లో మంచి అవకాశాలు కల్పించాలని కోరారు, వైఎస్ఆర్ కుటుంబం అంటే ఒక నమ్మకం ఆ నమ్మకంతో గత 15 సంవత్సరాలుగా జగన్మోహన్ రెడ్డిపై అభిమానంతో వందలాది సేవా కార్యక్రమాలు చేశా నని చేసిన డాక్యుమెంటరీని వైవి సుబ్బారెడ్డికి చూపించి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వారికి వివరించాలని కోరారు, రాబోయే రోజుల్లో కష్టపడ్డ వారికి గుర్తింపు వస్తుందని సుబ్బారెడ్డి ధైర్యాన్ని ఇచ్చారు.